

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 68 | ఆదివారం 08 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

### దానం , కడియంలపై తీర్పు రిజర్వ్

తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు చివరిదశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు శనివారంతో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.



## శాంతియుత వాతావరణమే

# శ్రీరామరక్ష

హైదరాబాద్ బ్యూరో నందిపత్రిక

శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు.

పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'.

**లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత**

**130 మంది మావోయిస్టులు లొంగుబాటు**

2లో

**గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్**



## కొత్తగా ఆలోచించే వారి కోసం

# క్రియేటివ్ సిటీ

"విభిన్నంగా ఆలోచించే వారి కోసం, సృజనాత్మకతకు పెద్దపీట వేసే మేధావుల కోసం అమరావతిలో అత్యాధునికమైన 'క్రియేటివ్ సిటీ'ని నిర్మిస్తున్నాం. కేవలం పరిపాలనా నగరంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు వేదికగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సులో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో అమరావతి అభివృద్ధికి సంబంధించి కీలక విషయాలను ప్రపంచ దేశాల ప్రతినిధులతో పంచుకున్నారు. అమరావతిలో కేవలం భవనాలు మాత్రమే ఉండవని, అక్కడ డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలు కొలువుదీరుతాయని స్పష్టం చేశారు.

**ఢిల్లీలో రైసినా డైలాగ్-2026 సదస్సు**

2లో

**ఈ సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఘనత**

**త్వరలో అమరావతి వేదికగా గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు**

**సాంకేతికతతో భారత్‌కు రివర్స్ మైగ్రేషన్ తప్పదని సీఎం వెల్లడి**

**దక్షిణాదిలో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

# రాష్ట్రపతినే అవమానిస్తారా ?



2లో

**ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం**

**ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు.

ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు.

## మమతా బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం తీరుపై ద్రౌపది ముర్ము అసహనం

**బెంగాల్ పర్యటనలో ప్రోటోకాల్ వైఫల్యం**

2లో

**సీఎం లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం అందలేదన్న రాష్ట్రపతి**

**మమతా బెనర్జీపై తనకు ఎలాంటి ద్వేషం లేదన్న రాష్ట్రపతి**

**మమత తనకు సోదరి లాంటి వారన్న రాష్ట్రపతి**



## ఢిల్లీలో డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



2లో

**రాష్ట్రంలో మారుతున్న రియల్ ఎస్టేట్ పరిస్థితులపై ఇరువురి చర్చ**

**అమరావతి, విశాఖలను గ్లోబల్ సిటీలుగా మార్చే ప్రణాళికల వివరణ**

**ఏపీలో ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టులు చేపట్టాలని డీఎల్ఎఫ్‌కు ఆహ్వానం**

## కామారెడ్డిలో కలకలం రేపుతున్న చిన్నారుల అదృశ్యం

**రెండు రోజుల్లో ఐదుగురు చిన్నారులు అదృశ్యం**

**నిన్న ఇద్దరు, ఈరోజు ముగ్గురుఅక్కాచెల్లెల్లు మిస్సింగ్**

**సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




తెలంగాణలోని కామారెడ్డిలో రెండు రోజుల్లో ఐదుగురు చిన్నారులు అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. అదృశ్యమైన వారంతా పదేళ్ల లోపు చిన్నారులే. శుక్రవారం ఇద్దరు, ఈరోజు మరో ముగ్గురు చిన్నారులు అదృశ్యమయ్యారు. ఐదుగురు పిల్లలు కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వారంతా కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

2లో

## జగన్ మద్య నిషేధం వెనక అసలు కథ ఇదేనా

**ఆంగ్ల పత్రిక కథనాన్ని కోట్ చేసిన లోకేశ్**

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారా లోకేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన మద్య నిషేధం హామీ గురించి ప్రస్తావిస్తూ.. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ సంచలన పోస్ట్ చేశారు.



2లో

## ఎస్ఐఆర్‌పై ఢిల్లీలో బీజేపీ వర్క్‌షాప్

**హాజరైన ఏపీ, తెలంగాణ బీజేపీ నేతలు**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై ఢిల్లీలో బీజేపీ నిర్వహించిన వర్క్‌షాప్‌కు తెలంగాణ, ఏపీ బీజేపీ నేతలు హాజరయ్యారు.

2లో

## పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి ?

### లొంగిపోవాలని ఇప్పటికే సిఎం, డిజిపిల వినతి

మావోయిస్టు అగ్రనేత గణపతి తెలంగాణ పోలీసుల టచ్‌లోకి వచ్చాడరిన సమాచారం. నిజానికి శనివారం లొంగిపోతాడని ప్రచారం జరిగింది. కానీ అలా జరగలేదు. అయితే వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ వెళ్లనుంది. గణపతి పోలీసుల ముందు లొంగిపోతే రక్షణ కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తగా ఆలోచించే వారి కోసం 'క్రియేటివ్ సిటీ'

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అమరావతిలో 'గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో 'సాంకేతికత – సుపరిపాలన – భవిష్యత్తు' అనే అంశంపై చంద్రబాబు ప్రసంగించారు. 2016 నుంచి జరుగుతున్న ఈ సదస్సుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ అరుదైన గౌరవం దక్కించుకున్న చంద్రబాబు, ఏపీని 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్'గా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఏఐ డేటా సెంటర్లతో పాటు, ఆరోగ్య రంగంలో డ్రోన్ అంబులెన్సులు వంటి విప్లవాత్మక మార్పులు ఏపీలో ఇప్పటికే రియాలిటీలోకి వచ్చాయని గుర్తుచేశారు. పెట్టుబడుల కోసం వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తూ, ఏపీని వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దామని వివరించారు.

**అవకాశాల గనిగా భారత్** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారని, అనేక దేశాల అభివృద్ధిలో మనవారి పాత్ర మరువలేనిదని సీఎం కొనియాడారు. టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్ వంటి రంగాలను వేగంగా అందిపుచ్చుకోవడం వల్లే భారత్ అగ్రగామిగా ఎదుగుతోందన్నారు. ఒకప్పుడు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు భారత్ నుంచి మేధో వలస జరిగిందని, కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోందని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం, వనరులు ఉన్నచోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని, త్వరలోనే భారత్‌కు 'రివర్స్ మైగ్రేషన్' మొదలవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో 60 శాతం భారత్‌లోనే ఉండటం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భారత్ దూసుకుపోతోందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు విద్యుత్ ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

**జనాభా నిర్వహణపై డేంజర్ బెల్స్** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ఏపీలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. ఒకప్పుడు ప్రజాప్రతినిధిగా కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేసిన తాను, నేడు 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) ఆవశ్యకత గురించి మాట్లాడుతున్నానని తెలిపారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోయిందని, దీనిని కనీసం 2.1కి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త పాలసీని తీసుకొచ్చామని చెప్పారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలంతా జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయంతో పాటు, నెలకు రూ.1000 అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు.

గతంలో దేశానికి ఆస్తిగా ఉన్న పెద్ద కుటుంబాలు ఇప్పుడు మైక్రో ఫ్యామిలీలుగా మారిపోయాయని, ఈ విషయంలో ప్రజల ఆలోచనా దృక్పథాన్ని మార్చాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ సహా 110 దేశాల నుంచి వచ్చిన 2700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, వ్యూహకర్తలు హాజరైన ఈ సదస్సులో చంద్రబాబు ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్రంతోనూ, పొరుగు రాష్ట్రాలతోనూ సమన్వయం చేసుకుంటూ ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని సీఎం వివరించారు.

## ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

### ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

### ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తూ వెంకటాపురానికి చెందిన మహిళ తెలంగాణ హైకోర్టుకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ ఆరోపణలపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసి, వివరణ సమర్పించాలని ఆదేశించింది.అధికారులు లంచం తీసుకుని ఇళ్లు కేటాయించారుఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు కోసం సంబంధిత అధికారులు లంచం వసూలు చేస్తూ అన్యాయంగా ఇళ్లు కేటాయించారని పిటిషనర్ ఆరోపించింది. ఒక్కో ఇంటికి రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు లంచం వసూలు చేశారని, అర్హత కలిగిన పేదలకు ఇళ్లు దక్కకుండా డబ్బు చెల్లించగలవారికి మాత్రమే కేటాయించారని ఆరోపణలు చేశారు.సీబీఐ విచారణ కోరుతూ పిటిషన్ఈ అవకతవకలు, అవినీతి పరిశోధన కోసం సీబీఐ విచారణ జరిపించాలని పిటిషనర్ హైకోర్టును కోరింది. ప్రభుత్వ రీతులు, అధికారుల చర్యలు పేదల హక్కులను భంగపరిచాయని, దీనిపై త్వరిత చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.ఈ విషయంలో ప్రభుత్వం తమ స్పందనను సమర్పించే వరకు కోర్టు మరిన్ని ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. పేదలకు ఇళ్లు కేటాయింపు పథకాల్లో పారదర్శకత, న్యాయం కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా శక్తికి పట్టాభిషేకం మహిళా దినోత్సవ వేడుకలు

### సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరు



**ములుగు జిల్లాబ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాదర ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక వన్య చేకూర్చారు. సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంత గౌరవాన్ని అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.మహిళా దినోత్సవ స్మృతిని శాశ్వతంగా ఉంచడానికి, సర్పంచ్ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థిని పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించి, ప్రకృతిని ప్రేమిస్తూ ప్రగతి పథంలో సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం సర్పంచ్ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ములుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన గ్రంథాలయ చైర్మన్ క్షమాపణ చెప్పాలి

### ములుగు మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు డిమాండ్



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 (నంది పత్రిక )** ములుగు మున్సిపాలిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ ములుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ టెండర్ల విషయంలో గ్రంథాలయ చైర్మన్‌కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలు ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల పరిధిలోకి వస్తాయని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి నిధులు ప్రజలకు సంబంధించినవని, వాటిని ఎక్కడ ఎలా వినియోగించాలనే విషయంపై అవగాహనతో నిర్ణయాలు తీసుకునే బాధ్యత కౌన్సిలర్లదేనని స్పష్టం చేశారు.మున్సిపాలిటీ అభివృద్ధి పనులు మరియు టెండర్ల అంశంపై స్పష్టత కోరుతూ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపాలిటీ కమిషనర్‌కు తమ విన్నపాన్ని తెలియజేశామని చెప్పారు. ఇది రాజకీయ అంశం కాదని, ఎవరినీ వ్యక్తిగతంగా దూషించలేదని వారు పేర్కొన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీలో టెండర్ ప్రక్రియ చేపట్టాలంటే ముందుగా కౌన్సిలర్లు ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2026 జనవరి 19న ములుగు మున్సిపాలిటీ జనరల్ బాడీ ఏర్పడకముందే టెండర్లు పిలిచారని, ఆ టెండర్లలో స్పందన రాకపోవడంతో ఫిబ్రవరి 26 మరియు 27 తేదీల్లో రెండవసారి టెండర్లు పిలిచారని వివరించారు. అప్పటికే మున్సిపాలిటీ జనరల్ బాడీ ఏర్పడినప్పటికీ టెండర్ల పూర్తి వివరాలు, పనుల బడ్జెట్ వివరాలు తెలియజేయకుండా టెండర్లను రీ కాల్ చేయడం జరిగిందని అన్నారు. ఏ కారణం చేతైనా టెండర్లను రద్దు చేసి, పనుల బడ్జెట్‌పై పునఃసమీక్ష చేసి మళ్లీ టెండర్లు పిలిచే అవకాశం సంబంధిత శాఖలకు ఉంటుందని, అదే విధంగా కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు కూడా పనులపై సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకునే హక్కు ఉందని తెలిపారు. మహిళా కౌన్సిలర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతల మేరకు పని చేస్తే మంచిదని సూచించారు. ఈ సందర్భంగా 2వ వార్డు కౌన్సిలర్ కోయిల లక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ బైకాని సునీత ఓదెలు, 15వ వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణుగోపాల చారి, 17వ వార్డు కౌన్సిలర్ గోనెల భరత్ కుమార్, 18వ వార్డు కౌన్సిలర్ బైకాని అనూష సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** ములుగు జిల్లాలోనిప్రజాపాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల్లో రక్తహీనత సమస్య అధికంగా కనిపిస్తోందని, అందుకే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.మెగా వైద్య శిబిరంలో భాగంగా విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు పిల్లల ఆరోగ్యం, కంటి పరీక్షలు, దంత పరీక్షలు తదితర వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డా. మనోజ్ లాల్, పిల్లల వైద్య నిపుణులు డా. వంశీకృష్ణ, డా. స్రవంతి, కంటి వైద్య నిపుణులు డా. ప్రవీణ్ రెడ్డి, డా. సుజిత, దంత వైద్యురాలు డా. నికిత, ఆర్బీఎస్కే వైద్యులు మల్లికార్జున్, సుజాత పాల్గొన్నారు. అలాగే పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జీవన్ ప్రియ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు. పూర్తి వివరాలు వీడియోలో చూడండి.

## మమతా బెనర్జీ, బెంగాల్ ప్రభుత్వం తీరుపై ద్రౌపది ముర్ము అసహనం

పశ్చిమ బెంగాల్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ వైఫల్యం కనిపించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వలేదని, అలాగే రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. ఆదివాసీ సదస్సుకు తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వం అనుమతించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇంత చేసినప్పటికీ తనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన సోదరితో సమానమని అన్నారు. కానీ ఆమె కోపంగా ఉండవచ్చుని వ్యాఖ్యానించారు. బెంగాల్ గవర్నర్ ట్రాన్స్ ఫర్ అయినందున స్వాగతం పలకలేకపోయారని తనకు తెలుసని అన్నారు. తాను కూడా బెంగాల్ బిడ్డనే అని అన్నారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి ముఖ్యమంత్రి లేదా ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు స్వాగతం పలకాలి. కానీ అధికారికంగా స్వాగతం పలకడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. అంతర్జాతీయ సంతాల్ సదస్సును బిధాన్ నగర్‌లో నిర్వహించాల్సి ఉండగా, అధికారులు సిలిగురిలోని గోసాయిన్‌పూర్‌కు మార్చారని ద్రౌపది ముర్ము తెలిపారు. సంతాల్ సదస్సుకు పెద్ద ఎత్తున సంతాల్ ఆదివాసీలు తరలి వస్తుండటం తాను చూశానని, కానీ వారిని కొంతమంది అడ్డుకున్నారని ఆరోపించారు. సంతాల్ జాతీయులు ఏకంకావడం, చదువుకోవడం, బలోపేతం కావడం వారికి ఇష్టం లేనట్లుగా ఉందని అన్నారు.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో అపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

## ఢిల్లీలో డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ డీఎల్ఎఫ్ చైర్మన్ రాజీవ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో వేగంగా మారుతున్న రియల్ ఎస్టేట్ ముఖచిత్రంపై ఇరువురూ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా రాజీవ్ సింగ్‌ను కలవడం సంతోషంగా ఉందని సీఎం తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా అమరావతి, విశాఖపట్నం నగరాలను ప్రపంచ స్థాయి అర్బన్ సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని చంద్రబాబు వివరించారు. ఈ బృహత్తర ప్రణాళికలో భాగస్వాములు కావాలని డీఎల్ఎఫ్ సంస్థను ఆయన కోరారు. ఏపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని, భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి ముందుకు రావాలని ఆహ్వానించారు. దేశంలోనే అత్యున్నత రియల్ ఎస్టేట్ బ్రాండ్‌గా గుర్తింపు ఉన్న డీఎల్ఎఫ్‌ను ఏపీకి స్వాగతిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో ల్యాండ్‌మార్క్ డెవలప్‌మెంట్స్‌ను సృష్టించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, తద్వారా ఏపీ ప్రగతిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## కామారెడ్డిలో కలకలం రేపుతున్న చిన్నారుల అదృశ్యం

నిన్న పట్టణంలోని గోసంగి కాలనీకి చెందిన పదేళ్ల సింహాద్రి, తొమ్మిదేళ్ల విజయ్ కనిపించకుండా పోయారు. ఈరోజు ఆర్బీ నగర్ కాలనీకి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు సీపాత్ (8), ఆయాత్ (7), మరియం (5) అదృశ్యమయ్యారు. ఈ ముగ్గురు పిల్లలు తండ్రి ఆటోలో దుకాణానికి వెళ్లారు. తండ్రి వారిని దుకాణం వద్ద దింపి కిరాయికి వెళ్లాడు. కానీ ముగ్గురు ఆ తర్వాత కనిపించలేదు.

## జగన్ మద్య నిషేధం వెనక అసలు కథ ఇదేనా

ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన మంత్రి.. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా అంటూ వ్యాఖ్యలు చేశారు.'ప్రతి నెలా రూ.100 కోట్లు కిక్‌బ్యాగ్స్, రూ.3,500 కోట్లు మనీ లాండరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెలికి తీసిన రూ.1,048 కోట్ల లావాదేవీల జాడ ఎక్కడ' అని ప్రశ్నించారు. ఒక ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు అటాచ్ చేసిన లోకేశ్... '2019 ఎన్నికల్లో జగన్ మీరు ఇచ్చిన మద్య నిషేధం హామీ వెనుక ఇదే నిజమైన స్టోరీనా. మీరు మద్య నిషేధం గురించి ప్రసంగిస్తూ ఉండగానే ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ మద్యం వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నాశనం చేసింది. ఇదే టైంలో మీ అనుచరుల జేబులు వేల కోట్ల రూపాయలతో నిండిపోయాయి. ఏపీ ప్రజలకు మీరు సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండడమే మంచిదని అనుకుంటున్నారా?' అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

## ఎస్ఐఆర్‌పై ఢిల్లీలో బీజేపీ వర్క్‌షాప్

పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ వర్క్‌షాపకు తెలంగాణ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, శశిధర్‌రెడ్డి, వేముల అశోక్, ఆంధ్రప్రదేశ్ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మాలతీ రాణి, సురేంద్ర, జెల్లి మధుసూదన్ పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అనేక రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను నిర్వహించనుండటంతో ఒక రాజకీయ పార్టీగా ఎలా బాధ్యతగా వ్యవహరించాలో పార్టీ నేతలకు ఇందులో దిశానిర్దేశం చేశారు. 20 రాష్ట్రాల నుంచి పార్టీ ప్రతినిధులు దీనికి హాజరయ్యారు.

## పోలీసులతో టచ్‌లో మావో అగ్రనేత గణపతి ?

ముఖ్యమంత్రి పిలుపు ఇచ్చిన గంటల్లోనే గణపతి పోలీసుల టచ్‌లోకి వచ్చాడంటూ వార్తలు రావటం గమనార్హం. ఇకపోతే నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్థానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉన్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని లొంగిపోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం లొంగిపోయిన 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం.

# ఈర్నపాడు లో పారిశుద్ధ్య పనులు

## నంది వార్తకు కు స్పందన

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 7 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. అధికారులకు పారిశుద్ధ్యపు సెగలు అన్న శీర్షికన పల్లె వెలుగులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఉదయమే ఈర్నపాడు గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో నాలుగు నెలల కాలం నుండి పారిశుధ్య పనులను చేపట్టడం లేదని, ఈ కారణంగా ఇంటి పన్నువసుళ్ల కై శుక్రవారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో గాయత్రిని పలువురు మహిళలు నిలదీశారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం గ్రామాన్ని చేరుకొని గ్రామ సర్పంచి తో మాట్లాడి హరిత రాయబారులను రప్పించారు. గ్రామంలో మెయిన్ కాలువ నుండి పూడికతీత పనులను చేపట్టారు. హరిత రాయ బారుల వద్ద డిప్యూటీ ఎంపీడీవో దగ్గరుండి మరీ పనులను చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కాలువలలో పూడికతీత పనులను చేపట్టారు. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఒక మండల స్థాయి అధికారి ఈ విధంగా పూడికతీత పనులను చేయించడం



పట్ల ప్రజల నుండి ప్రశంసలు వ్యక్తం అయ్యాయి.

**పత్తాలేని పంచాయతీ కార్యదర్శి** గ్రామాలకు ఎవరైనా ఉన్నతాధికారులు వస్తున్నారని తెలిస్తే క్రింది స్థాయి అధికారులు సిబ్బంది ముందుగానే గ్రామాలకు చేరుకొని టంచనుగా హాజరవుతూ ఉంటారు. అయితే ఇక్కడ సీన్ రివర్స్ అయ్యింది. ఈర్నపాడు గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నప్పటికీ చాలా సేపటి వరకు అక్కడికి కార్యదర్శి శ్రీకాంత్ రాలేదు. గంటసేపటి తర్వాత తాపీగా వచ్చిన కార్యదర్శి శ్రీకాంత్ తర్వాత కొద్ది సేపటికి తాపీగానే అక్కడి నుంచి జారుకున్నారు. చెప్పా పెట్టకుండా సెక్రెటరీ అక్కడ్నుంచి వెళ్లిపోవడంతో డిప్యూటీ ఎంపీడీవో ఆందోళనలో పడ్డారు. కార్యదర్శి పనితీరును చూసి అలసత్వం అనుకోవాలో, లేక నిర్లక్ష్యం అనుకోవాలో అంతు పట్టనిదిగా మారింది. గ్రామానికి కి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి శ్రీకాంత్ పనితీరు పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 7 :** శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటూ ఉంది. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ మంద జావలి ఉత్తర్వుల మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 10 98 కి ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతులలో ఎవరైనా మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. నంద్యాలలోని వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించి ఏదైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటి సంఘటనలు జరిగితే ఎమర్జెన్సీ నెంబర్లు 100,112 నాకు ఫోన్ చేయాలని తెలిపారు. ప్రతి అమ్మాయి మహిళలు మొబైల్ శక్తి నందు యాప్ ఉండాలని యాప్ డౌన్లోడ్ చేసుకోనే విధానాన్ని తెలిపి ఇంటికి వెళ్లిన తర్వాత అమ్మాయిలు తమ తల్లిదండ్రుల మొబైల్ నందు కూడా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించాలని విజ్ఞప్తి చేశారు. శక్తి టీముల పనితీరు గురించి వివరించి టీచర్లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకూడదని, మద్యం కు అలవాటు పడకూడదని, బాగా చదివి మంచి భాష భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డి ఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ తదితరులు పాల్గొని శక్తి యాప్ను గురించి వివరించారు.



# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ.





## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోనివందలాది మంది విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ.

**శిరివెళ్ల(నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ హుస్సేన్ మరియు సచివాలయడిజిటల్ అసిస్టెంట్ సురేష్, హెచ్ఎం జానకి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు.దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తరపున వీరారెడ్డి పల్లె హై స్కూల్లో పాఠశాలలోని 20మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని సోషల్ వెల్ఫేర్ హుస్సేన్ మరియు డిజిటల్ అసిస్టెంట్ సురేష్ పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం జానకి సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష ప్యాడ్డుల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లే శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగ శేఖర్, ప్రభాకర్, యాగంటి సుడు, విజయలక్ష్మి, లింగమయ్య, రేణుకా దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు డోన్ పర్యటన వ్యతిరేకించండి.

## డోన్ లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి.

## భారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ).




**బేతంచెర్ల మార్చి 7 ( నంది పత్రిక)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డోన్ పర్యటనను వ్యతిరేకించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎన్నా భార్గవ్ కోరారు. బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నందు సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ అధ్యక్షతన నిరసన నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో 2014 ఆగస్టు 15న జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా, కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు సాక్షిగా, డోన్ లో జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తానని ప్రకటించి,సంవత్సరాలు గడుస్తుందని, డోను పత్తికొండ ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు కై హంద్రీనీవా ద్వారా 94 చెరువుల నింపుతున్న హామీ ఏమైందని, నిరుద్యోగులకు, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు మరో మారు డోన్ నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్న సందర్భంగా, డోన్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చేసిన మోసం దృష్ట్యా, చంద్రబాబు పర్యటన వ్యతిరేకించాలని కోరారు. పర్యటన సందర్భంగా డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు మధు, బాలు, విష్ణు, మున్నా, రఘు, అశోక్, అరుణ్, విష్ణు, సూర్యుడు, షఫీ తదితరులు పాల్గొన్నారు




# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## డాక్టర్ ముఖేష్

**శిరివెళ్ల :-(నంది పత్రిక)** శనివారం నాడు స్థానిక మోడల్ స్కూల్ నందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా

**డాక్టర్ ముఖేష్ మాట్లాడుతూ** ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకుంటారనీ మహిళల సామాజిక, రాజకీయ, ఆర్థిక ,ఆరోగ్య మరియు సాంస్కృతిక విజయాలను గుర్తించ డానికి, అలాగే లింగ సమానత్వం కోసం జరుగుతున్న పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ రోజు ఒక వేదికగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దపు ప్రారంభంలో కార్మిక ఉద్యమాల నుండి పుట్టిందనీ. మహిళలకు ఓటు హక్కు, పని ప్రదేశంలో సమాన వేతనం మరియు మెరుగైన పని పరిస్థితుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగా ఇది ఉద్భవించిందన్నారు ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అధికారికంగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'గా ప్రకటించిందని తెలిపారు. తదనంతరం మహిళా ఉపాధ్యాయురాలు పద్మ ప్రియ మరియు జయ శ్రీ మాట్లాడుతూమహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని,లింగ సమానత్వం: అన్ని రంగాలలో మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పించడం. ఏ రంగంలోనైనా మహిళలు సాధించిన విజయాలను అభినందించడం. మరియు

స్త్రీల హక్కుల పట్ల, వారిపై జరుగుతున్న వివక్ష పట్ల సమాజంలో చైతన్యం తీసుకురావడం అని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేడు మహిళలు అంతరిక్ష పరిశోధనల నుండి రాజకీయాల వరకు, క్రీడల నుండి వ్యాపారాల వరకు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నా రన్నారు. అయితే, ఇంకా కొన్ని చోట్ల విద్య, ఆరోగ్య భద్రత మరియు సామాజిక వివక్ష వంటి సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ రోజు మనం ఆ సవాళ్లను అధిగమించ డానికి తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా ఆలోచించాలని తెలిపారు. తదనంతరము ఉపాధ్యాయులు సహ ఉద్దిన్ ,రాజ నారాయణ తదితరులు మాట్లాడారు. మహిళా దినోత్సవం అనేది కేవలం ఒక రోజు జరుపుకునే వేడుక కాదు. ఇది మహిళల శక్తిని గౌరవించే, సమానత్వం వైపు అడుగులు వేసే నిరంతర ప్రక్రియ. మహిళలు ఉంటేనే కుటుంబం, సమాజం మరియు దేశం బాగుంటుంది. వారి గౌరవాన్ని కాపాడటం, వారికి సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎల్ సరస్వతి ఉపాధ్యాయులు విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎస్ ఎస్ సి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోండి...

## డి ఈ ఓ జనార్దన్ రెడ్డి...

**నంద్యాల బ్యూరో, మార్చి 07(నంది పత్రిక):-** జరుగబోయో పదవ తరగతి పరీక్షలు సజావుగా సక్రమంగా నిర్వహించేలా అన్నిరకాల చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల డిప్యూటీ డి ఈ ఓ కార్యాలయంలోనీ సమగ్ర శిక్షా సమావేశ భవన్ లో జిల్లాలోని ఎం ఈ ఓ లు సమగ్ర శిక్షా అధికారులతో సివిల్ పనులు, బడ్జెట్ పైన 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పైన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఈ ఓ పి. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని డి ఈ ఓ సూచించారు. కార్యక్రమం లో సమగ్ర శిక్షా అడిషనల్ కో -ఆర్డినేటర్ నిత్యనంద రాజు ఎం ఈ ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేసవి వస్తే మూగజీవాల కోసమే అంతా..

## పంచాయితీ కార్యదర్శి శ్రీలత కు ధన్యవాదములు :

**మద్రిపాడు మార్చి 07నంది పత్రిక :** మానవసేవయే మాధవ సేవ...అంటారు మహనీయులు. అదే మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ మూగ జీవాల సేవ కూడా మాధవ సేవగా చాటి చెబుతున్నారు పంచాయితీ కార్యదర్శి శ్రీలత.ప్రస్తుతం ఎండలు విపరీతమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్కడక్కడ ప్రజానీకమే త్రాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ఇటువంటి స్థితిలో మూగజీవాలు సైతం తమ దప్పిక తీర్చుకునేందుకు ఆరాట పడుతున్నాయి. కాని మెట్ట ప్రాంతం మద్రిపాడు నుండి కడప- నెల్లూరు అంతర జిల్లా సరిహద్దు ప్రాంతం వరకు నివసిస్తున్న మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు 15 కిలోమీటర్లు మేర నీటి తొట్లను ఏర్పాటు చేసింది పంచాయితీ కార్యదర్శి శ్రీలత. గత 5సంవత్సరాలు గా మార్చి నెల వస్తే నీటి తొట్లను నింపుతూ వానరాలు,పశువుల దప్పికను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. అడగనిదే అమ్మ అయినా పెట్టదంటారు కాని మూగ జీవుల ఆత్మీయురాలు కార్యదర్శి శ్రీలత అడగకుండానే మూగజీవులకు నీటిని ఏర్పాటు చేసి మానవతా దృక్పథంతో మూగజీవాల సేవలో నిరంతరం తపిస్తున్నారు. ట్రాక్టర్ నీటి ట్యాంకర్ తో తోట్లకు నీటిని నింపి మూగజీవుల దాహర్తిని తీరుస్తున్న ఆమెకు ధన్యవాదాలు తెలియజేయాల్సిందే....



# మహిళల్లో వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడానికి విద్య నైపుణ్య నిర్మాణం అవసరం






## -రవాణా అధికారి రజియా సుల్తానా

**నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఆవిష్కరణ మరియు సామూహిక పురోగతి స్ఫూర్తిని హైలైట్ చేసింది.జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమాజంలో లింగ వివక్షను తొలగించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు మహిళలు నైపుణ్య అభివృద్ధి మరియు జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. ఉపాధిని పొందడం, స్వాతంత్ర్యం సాధించడం మరియు మహిళల్లో వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడానికి విద్య మరియు నైపుణ్య నిర్మాణం అవసరమని ఆమె పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం ఈ సంవత్సరం “ఇవ్వండి మరియు సంపాదించండి – ఇవ్వడం ద్వారా సాధికారత మరియు ఆవిష్కరణ ద్వారా సంపాదించడం“ అనే ఇతివృత్తంపై మాట్లాడారు. వ్యక్తులు జ్ఞానాన్ని పంచుకున్నప్పుడు, ఒకరినొకరు ఆదరించినప్పుడు మరియు వినూత్న ఆలోచన ద్వారా అవకాశాలను సృష్టించినప్పుడు సాధికారత పెరుగుతుందని ఆయన హైలైట్ చేశారు.కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సమయాలకు అనుగుణంగా (ఉదయం మరియు సాయంత్రం) ప్రత్యేకంగా ఒక కళాశాల బస్సును ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా వినతిపూర్వకంగా అభ్యర్థించారు. ముఖ్యంగా విద్యార్థినుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ బస్సును సాధ్యమైనంత వరకు విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నడపాలని సూచించారు.ఈ విషయాన్ని గౌరవంగా పరిగణించిన జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా , ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేందుకు అంగీకరించారు.ఈ సందర్భంగా, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ వి. నాగమణి వేడుకను నిర్వహించడంలో మరియు సంస్థలో మహిళా కేంద్రీకృత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఆమె అంకితభావంతో చేసిన కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపక సభ్యుల విజయాలను కూడా గుర్తించారు. డాక్టరేట్ డిగ్రీని విజయవంతంగా పొందినందుకు డాక్టర్ ఎన్. రమాదేవిని సత్కరించగా, కళాశాలలో పదేళ్ల నిరంతర సేవను పూర్తి చేసినందుకు శ్రీమతి అలేఖ్య హిమ బిందును సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, వివిధ సౌకర్యాల డీన్‌లు, మహిళా అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల కోసం అనేక సరదా ఆటలు మరియు కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి, ఈ సందర్భంగా ఆనందం మరియు ఉత్సాహాన్ని జోడించాయి. ఆటల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్య మరియు సమాజంలో మహిళలకు అవకాశాలను సృష్టించడంలో ఐక్యత, సాధికారత మరియు నిరంతర నిబద్ధత అనే సందేశంతో వేడుక ముగిసింది.



# నందవరం ఆదర్శ పాఠశాల నందు మహిళా దినోత్సవ వేడుకలు



**మ(క్రి)పాడు మార్చి 07నంది పత్రిక :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నందవరం ఆదర్శ పాఠశాల నందు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది రేష్మ,ఆయా వసంత,రత్న లను ఘనంగా సన్మానించి పాఠశాలకు వారు చేస్తున్న సేవలను ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకపాడు ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు.



**మ(క్రి)పాడు మార్చి 07నంది పత్రిక :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను చిలకపాడు ఉన్నత పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేయుచున్న మధ్యాహ్న భోజన నిర్వహకురాలు అరుణమ్మ,ఆయా కుమారి,పాఠశాల వాచమన్ హజరతమ్మ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు నూర్జహాన్,ఆయా గోవిందమ్మ లను ప్రధానోపాధ్యాయులు డా.మారుతీ కేశవ కుమార్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం శాలువా,గంధమాల,పసుపు,కుంకుమ మరియు చీరలు తాంబూలంగా పెట్టీ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలుగా పుట్టి ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు సేవచేసిన మేడం క్యూరి,మధర్ తెరిసా,పొణకా కనకమ్మ,సావిత్రీబాయి పూలే,రీతూ కరివాల్ వంటి ప్రముఖలు గురించి వివరించి వారు చేసిన సేవలును కానియాడారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



## ప్రాణాంతక వ్యాధిగ్రస్తురాలికి 8 లక్షలు మంజూరు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 7 :** ప్రాణాంతక వ్యాధితో తల్లడిల్లి పోతున్న ఓ మహిళకు ఎనిమిది లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన మునిగే సుకన్య (20) అనే మహిళ సివియర్ ఏ ప్లాస్టిక్ అనీమియా అనే ప్రాణాంక వ్యాధికి గురి అయ్యింది. ఈ వ్యాధి వల్ల వెన్నెముకలో నుండి సగంలో వృద్ధి చెందిన రక్షకణాలు రక్తంలో కలిసిపోతూ ఉండటం వల్ల రోగనిరోధక శక్తికి సంబంధించి ఇబ్బందులు ఏర్పడతాయి. కండరాల వ్యవస్థ నరాల వ్యవస్థ కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. వెన్నెముకలో రక్త కణాల తయారీ నిలిచిపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయి. ఈ కారణంగా రోగి పరిస్థితి ప్రాణాంతకంగా మారుతూ ఉంటుంది. సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన సుకన్యకు ఇలాంటి పరిస్థితి ఎదురయింది. ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉన్న సుకన్య తల్లిదండ్రులకు తమ బిడ్డను ఎలా కాపాడుకోవాలో తెలియక ఆ కుటుంబం తల్లడిల్లి పోయింది. దిక్కుతోచని పరిస్థితులలో ఉన్న ఆ కుటుంబ పరిస్థితి గురించి స్థానికులైన అల్లె చెన్నారెడ్డి సోదరులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సుకన్యకు మెరుగైన చికిత్స చేయించాలని నిర్ణయించుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సుకన్య స్థితిని తీసుకెళ్లిన సందర్భంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా హైదరాబాదులోని అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్లో చికిత్స కోసం 8 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేసి అండగా నిలిచారు. ఈ మేరకు మంజూరు పత్రాన్ని గ్రామ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి సుకన్య కుటుంబ సభ్యులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్తులు సైతం కృతజ్ఞతలను తెలుపుకుంటున్నారు



# నాగమల్లకుంట గ్రామంలో నూతన పైప్ లైన్ ఏర్పాటును పరిశీలన.

## ఎంపీపి బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల మార్చి 7 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని రహిమాన్ పురం గ్రామ పంచాయితి మజారా గ్రామమైన నాగమల్లకుంట గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ దెబ్బతిని తరచూ మరమ్మత్తులకు గురవుతూ, తాగునీటి సమస్య వస్తుండడంతో, రెండు లక్షల రూపాయలు వెచ్చించి మండల నిధులతో నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేశారు. తద్వారా రానున్న రోజుల్లో నీటి సమస్య తలెత్త కుండా, ప్రస్తుతం పరిష్కారం జరిగిందని, బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణంరెడ్డి తెలిపారు. అలాగే గత గురువారం గ్రామానికి చేరిన గోరుకల్లు నీటిని నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా సరఫరా చేయటం ద్వారా తాగునీటి సమస్య మరింత పరిష్కారం అవుతుందని శనివారం ఎంపీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలమ్మ, బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతాంగ వ్యతిరేక విద్యుత్ బిల్లు- విత్తన బిల్లులను రద్దు చేయాలి





## రైతు విమోచన చట్టం తీసుకువచ్చి రైతులకు రుణమాఫీ చేయాలి .

**బేతంచెర్ల మార్చి 7 ( నంది పత్రిక ).** ఏఐకేఎస్ – ఎస్ కే యం పిలుపు లో భాగంగా బేతంచెర్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ మద్దిలేటి స్వామి, పుల్లెం రామమోహన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బారాయుడు. రైతులతో సంతకాలు సేకరించి, రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గారికి పైన తెలిపిన డిమాండ్లతో కూడినప్రతులను పంపడం జరిగింది.వీరు మాట్లాడుతూ అమెరికా భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ప్రకారం అమెరికా నుండి మన దేశానికి దిగుమతి అయ్యే పారిశ్రామిక వ్యవసాయ వస్తువులపై సుంకాలు పూర్తిగా రద్దు చేసి, ఏట తొమ్మిది లక్షల కోట్లు విలువైన వస్తువులు, ఆహార పదార్థాలు దిగుమతి అవుతాయని, గోధుమలు,మొక్కజొన్నలు, పత్తి,సోయాబీన్, పండ్లు, కూరగాయలు, ప్రాసెస్ అయిన ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అవుతాయని, మన రైతాంగం పండించిన పంటల ధరలు పడిపోతాయని, గడిచిన ఏడాది పత్తిపై పన్నువేసిన ఫలితంగా మనదేశంలోని టెక్స్ టైల్స్ కంపెనీలు అన్ని విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకొని,మన రైతుల పండించిన పత్తిని కనీస మద్దతు ధర కన్నా రెండు వేల రూపాయలు తగ్గించి కొన్నారని, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ ఒప్పందం అమలులోకి వస్తే మన దేశంలో 11 కోట్ల రైతు కుటుంబాలు,9కోట్ల పాడి రైతుల కుటుంబాలు, దివాలా తీస్తాయని, ఈ ఒప్పందం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి అయ్యే వస్తువులపై 2.5%ఉన్న పన్నును 18%కి పెంచుతారని,అక్కడ పన్నులు పెరగటం వల్ల ఇక్కడ వ్యాపారుల ధరలు తగ్గించి వేస్తారని, గత ఏడాది అమెరికా విధించిన పన్నుల వల్ల మన రైతాంగం పండించిన మిర్చి,పొగాకు, రొయ్యలు, సెనగలు, మామిడి గుజ్జు తదితర వాటిపై ధరలు పడిపోయాయని, రైతాంగం విల విల లాడిపోయిందని, ఈ అగ్రిమెంటు పూర్తిగా అమలులోకి వస్తే మన రైతాంగం పరిస్థితి దివాలా తీస్తుందని ఒప్పందం ప్రకారం మన దేశం రష్యా నుండి చౌకగా వచ్చే ముడి చమురు దిగుమతి చేసుకోవటం మానేయాలని,అధిక ధరలకు అమెరికా నుండి ముడి చమురు కోనుగోలు చేయాలని వారన్నారు. రష్యా ఆయిల్ కన్నా అమెరికా ఆయిల్ 20% ధర ఎక్కువ అవుతుందని, దీనివల్ల పెట్రోలు, డీజిలు ధరలు పెరుగు తాయని,ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ స్ప్రేయర్లు పెట్టుబడులు అద్దెలు పెరుగుతాయని, రవాణా చార్జీలు పెరుగుతాయని,

మన రైతాంగానికి ఖర్చులు పెరిగి,వ్యవసాయం మరింత భారం అవుతుందని, అమెరికాతో ఒప్పందం వల్ల ప్రతి అంశంలోనూ మన రైతాంగానికి నష్టమే జరుగుతుందని అమెరికాకు లాభం జరుగుతుందన్నరు. మన దేశానికి రైతాంగానికి నష్టకరమైన భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై ప్రధానమంత్రి సంతకం పెట్టవద్దని ఆదేశించాలని కోరుతూ (ఎస్కేయం- ఏఐకేఎస్ ) పిలుపులో భాగంగా గ్రామ గ్రామాన వినతి పత్రంపై సంతకాలు సేకరించి పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేసి రాష్ట్రపతికి పంపడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏ పి. రైతు సంఘం బేతంచెర్ల మండల గౌరవ అధ్యక్షులు నీలి కిష్టన్న,రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కొమ్మూరు కొట్టాల శేశి రెడ్డి,ఆర్. మద్దయ్య ఎల్లకృష్ణ,అనీల్ రైతులు పాల్గొన్నారు.

# నగరపాలక మేనేజర్‌కు అభినందనలు



**కర్నూలు నంది పత్రిక.....** నగరపాలక సంస్థ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేనేజర్ యన్.చిన్నరాముడుకు శనివారం సిబ్బంది అభినందనలు తెలిపారు. నగరపాలక సంస్థ చరిత్రలో మేనేజర్‌గా పదేళ్లపాటు నిరంతరంగా విధులు నిర్వహించిన వ్యక్తిగా చిన్నరాముడు ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అంకితభావం, నిజాయతీ, చిత్తశుద్ధితో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ కార్యాలయ నిర్వహణలో సమర్థతను చాటుకుంటున్నారని సిబ్బంది కొనియాడారు.

# జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలి



### జిల్లాలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు లలో మరింత పురోగతి చూపించాలి

### ప్రభుత్వ శాఖలు మంచి సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక......రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, జిడిడిపి మరియు జిల్లా కీలక పనితీరు సూచికలకు సంబంధించి వ్యవసాయ అనుబంధ శాఖలు, రవాణా, ఐసిడిఎస్, సంక్షేమం, టూరిజం, ఆర్టీసీ, పరిశ్రమలు, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తలసరి ఆదాయం పెంచే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలు కేటాయించుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (ఎజ+), ఖూ× లలో మంచి పురోగతి ఉన్నప్పటికీ ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగుభూమి విస్తీర్ణాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు, టూరిజం తదితర శాఖల ద్వారా తలసరి ఆదాయాన్ని పెంచే విధంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖలోని ముఖ్య అంశాలు, బడ్జెట్ వివరాలు, ఆన్‌లైన్ సేవలు అన్నీ క్లుప్తంగా నివేదిక ను తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టీనేజీ ప్రెగ్నెన్సీ కి సంబంధించి లక్ష్యాలు సాధించే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంలో వెనుకబడి ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు మంచి సేవలందించాలన్నారు. జిల్లాలో హాస్టళ్ల నిర్వహణ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తిగా ఉన్నారని, ఆయా శాఖల అధికారులు ప్రజలకు మంచి సేవలందించి శాఖల పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ లను



నియంత్రించేందుకు ఐసిడిఎస్ పీడీ మరియు డీఎంహెచ్ఓలు కలిసి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. పబ్లిక్ పర్సెప్షన్‌లో నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తున్న శాఖల అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. . హాస్టళ్లను, పాఠశాలల ను ఎంపిడిఓ లు వారానికి ఒక్కసారి తనిఖీ చేసి ఫోటో లను పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కింది స్థాయి సిబ్బంది క్షేత్ర స్థాయి సందర్శనలకు వెళ్లినపుడు ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు.. ప్రజలకు మంచి సేవలందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఆ దిశగా అన్ని శాఖల అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సీపీఓ భారతి, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డి ఈ ఓ సుధాకర్, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సహాయం

### అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



కల్లూరు నంది పత్రిక.......19వార్డు గణేష్ నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీకి చెందిన రంగన్న-లక్ష్మీదేవి దంపతుల ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న కాటసాని రామభూపాల్ రెడ్డి బాధితులను పరామర్శించి, వారికి అవసరమైన నిత్యవసర వస్తువులు, బియ్యం, వారి జీవనాధారమైన 5500/-విలువ గల ఇస్త్రీ పెట్టె, గ్యాస్ స్టవ్, మరియు వంట సామాగ్రిలు వార్డు నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కష్టకాలంలో తాము వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో 19 వ వార్డు నాయకులు బెల్లం మహేశ్వర రెడ్డి , నల్లబోలు గోపాల్ రెడ్డి , సంతోష్ , లక్ష్మీపతి , సుభాషిని రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి ,బాలస్వామి , శ్రీనివాస యాదవ్ , వెంకటరమణ ,28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి , అక్కిమి హనుమంత రెడ్డి ,సిల్వర్ ఫ్యాక్టరీ రాము యాదవ్ పాల్గొన్నారు...



# శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు







### మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా "ఆపరేషన్ వజ్రప్రహార్"

### కర్నూలు, బంగారు పేటలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్...

### 350 లీటర్ల నాటుసారా బెల్లం ఊటను, 50 లీటర్ల నాటుసారా ధ్వంసం.

### మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ కి దూరంగా ఉండాలి...

### అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా

కర్నూలు నంది పత్రిక..... రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీశ్రీ విక్రాంత్ పాటిల్ ల ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు పట్టణంలోని బంగారు పేటలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో కర్నూల్ సివిల్ పోలీసులు, ఎక్సైజ్ శాఖ, ఈగల్ టీం పోలీసులు కలిసి డ్రోన్ కెమెరా సహాయంతో నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో 350 లీటర్ల నా బెల్లం ఊటను, 50 లీటర్ల నాటుసారా ను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. నేర నియంత్రణ తో పాటు డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా మార్చేందుకు ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు .యువతను ప్రభావితం చేస్తున్న గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ "నాశముక్త్ భారత్ అభియాన్" ప్రతిజ్ఞ చేయించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 112 లేదా డయల్ 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగుతాయన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ...నాటు సారా తయారి పై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నామన్నారు. ఇంకా కొందరు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు . జీవనోపాధి కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పింస్తుందన్నారు. ఇప్పటికైనా మారాలన్నారు. కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ మాట్లాడుతూ....నాటుసారా తయారు చేయడం మానుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి చదివించుకోవాలన్నారు. మార్పు రాకపోతే వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ , ఎ ఈ ఎస్ రామకృష్ణా రెడ్డి, కర్నూల్ పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య, చంద్రబాబు నాయుడు, తేజ మూర్తి, పార్థసారథి, మన్సురుద్దీన్ , ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్, జయరాం నాయుడు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్ ఎస్ఐలు, సంబంధిత పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు వేశారు - మట్టి వేయడం మరిచారు



బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 7 : లక్షలు ఖర్చుచేసి సిమెంటు రోడ్డు అయితే వేశారు కానీ రోడ్డు కిరుపక్కల మట్టి వేయడం మాత్రం మరిచారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం నుండి 450 మీటర్ల దూరం వరకు సిమెంట్ రోడ్డు వేసేందుకుగాను జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం కింద 30 లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేశారు. రోడ్డు పనులు అయితే చక చక నెల రోజుల్లో పై పూర్తి చేశారు. అయితే సిమెంట్ రోడ్డుకు ఇరుపక్కల మట్టి వేసే పనులను మాత్రం సరిగా పట్టించుకోలేదు. దీనివల్ల సిమెంటు రోడ్డు మోట్లు తగిలి వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ అధికారులు వెంటనే గుర్తించి రోడ్డుకు ఇరుకు ప్రక్కల మట్టి వేసి రోడ్డు బాగా కనపడేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రతీ మహిళా హెచ్పీవీ తీసుకోవాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### డా. వై. కుసుమ



కర్నూలు నంది పత్రిక...... గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సెర్వైకల్ క్యాన్సర్) భారతదేశ మహిళల్లో రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్గా గుర్తించబడింది. ప్రతి సంవత్సరం సుమారు 1.2 లక్షల కేసులు నమోదవుతున్నాయి మరియు 80,000 మంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పూర్తిగా నివారించగలిగిన వ్యాధి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లాల్సిన అవసరం ఉంది. ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా మహిళలకు అనేక రకాలైన క్యాన్సర్లు సోకుతున్నాయన్నారు. కాబట్టి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ క్యాన్సర్ ప్రధానంగా హెచ్పీవీ 16 మరియు 18 రకాల వైరస్ల వల్ల సంభవిస్తుంది. ఈ వైరస్ సంక్రమణను నివారించడానికి హెచ్పీవీ టీకా అత్యంత ప్రభావవంతమైన మార్గం.

**టీకా ఎవరికివ్వాలి?** 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల అమ్మాయిలు మరియు ఈ టీకా సిఫార్సు చేయబడింది. ఈ వయస్సులో 2 మోతాదులు ఇవ్వాలి. రెండవ మోతాదు మొదటి మోతాదు తర్వాత 6 నెలల వ్యవధిలో ఇవ్వాలి. ఈ టీకా ప్రభావితత్వం ఈ వయసులో 93% నుండి 100% వరకు ఉంటుంది. 15 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలకు కూడా ఈ టీకా ఇవ్వవచ్చు.

**ప్రసవానంతరం కూడా ఈ టీకాను తీసుకోవచ్చు.** 15 సంవత్సరాలు పై పడిన వాళ్లకు 3 మోతాదులు అవసరం అవుతాయి.

**3 మోతాదులు సంవత్సరం లోపు పూర్తి చేయాలి.**

ఇతర క్యాన్సర్లనుంచి రక్షణ హెచ్పీవీ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ మాత్రమే కాకుండా ఇతర క్యాన్సర్లు అయిన యోని వల్వా, మరియు నోటి క్యాన్సర్లను కూడా నివారించడంలో సహాయపడుతుంది.

**స్క్రీనింగ్** 30 సంవత్సరాల వయస్సు నుంచి కనీసం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవడం వలన ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడానికి సహాయపడుతుంది. హెచ్పీవీ టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ను నివారించవచ్చు. సమయానికి టీకా తీసుకోవడం మరియు పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆరోగ్యంపై అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# ఆంధ్ర ప్రదేశ్ లోనే బెస్ట్ లైన్ మ్యాన్ నాగ రాజుశేఖర్.



బేతంచెర్ల మార్చి 7 ( నంది పత్రిక ). నంద్యాల జిల్లా బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలో విద్యుత్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న విద్యుత్ లైన్ మ్యాన్ నాగరాజుశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ బెస్ట్ లైన్ మ్యాన్ అవార్డుకు ఎన్నిక అయ్యాడు. శనివారం ఢిల్లీలోని సెంట్రల్ విద్యుత్ బోర్డ్ చైర్మన్ ఘన శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా నాగరాజుశేఖర్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నాగరాజుప్రసాద్ కువిద్యుత్ ఉన్నత స్థాయి అధికారులు, సహచర విద్యుత్ ఉద్యోగులు, స్నేహితులు పలువురు అభినందనలు తెలియ జేశారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

### - ఎంపిడిఓ మేరీ

కొత్తపల్లి - నంది పత్రిక: మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ మొబైల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మేరి అన్నారు. శనివారం ఆమె స్థానిక కార్యాలయంలో విలేకర్లతో' మాట్లాడారు. ఆయా గ్రామాలలో సచివాలయాల్లో ఈనెల 9 వ తేదినుంచి 13 తేదివరకు నిర్వహించే ప్రత్యేక మొబైల్ క్యాంపులలో బయోమెట్రిక్, అప్డేషన్, అడ్రస్ మార్పులు, ఇతర సమస్యలు ఉంటే సరిచేసుకోవచ్చునన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచాదీయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. 9,10 వతేదిన దుద్యాల గ్రామం, 11 వ తేది ఎదురుపాడు, 12 న.కొత్తపల్లి, 13వతేదిన గువ్వలకుంట్ల గ్రామ సచివాలయాల్లో ఈ మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరుగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. తరుచుగా తగిన మోతాదులో నీరు తాగాలని సూచించారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ప్రయాణాలను తగ్గించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ కేంద్రం రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది.

## ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు.

అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక....** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ లోని నందు జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొనడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ రోజు చాలా ప్రత్యేకమైన రోజు అని ప్రతి సంవత్సరం మార్చి 8న మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని ఇది కేవలం ఒక రోజు కాదు, సమాజంలో మహిళల శ్రమ, త్యాగం మరియు వారి గొప్పతనాన్ని గుర్తించే ఒక గొప్ప సందర్భం. సృష్టిలో స్త్రీ ప్రాధాన్యత అనేది ఎంతో అద్భుతం మహిళ లేని సమాజాన్ని మనం ఊహించలేము. తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. అయినప్పటికీ, నేటికీ లింగ సమానత్వం కోసం మనం పోరాడాల్సిన అవసరం ఉంది. స్వామి వివేకానంద గారుచెప్పినట్లు "ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు" పురుషులతో సమానంగా మహిళలకు కూడా అవకాశాలు, హక్కులు మరియు గౌరవం దక్కాలి. మహిళా సాధికారత అంటే మహిళలకు స్వేచ్ఛను, సమానత్వాన్ని మరియు వారి నిర్ణయాలను వారే తీసుకునే శక్తిని ఇవ్వడం. ఈదినోత్సవం మనకు గుర్తుచేసేది ఏమిటంటే, మహిళల కలలను నిజం చేసుకునేందుకు, వారి భద్రతకు, వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి. ప్రతి మహిళ తనలో ఉన్న శక్తిని గుర్తించి, ముందుకు సాగాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ "మహిళను తమ ఇంట్లో ఆడబిడ్డలా చూడాలి" అని చైర్ పర్సన్ పార్వతమ్మ ప్రసంగించడం జరిగింది చివరగా మరి ఒక్కసారి అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

**కమ్మరి పార్వతమ్మ...** చైర్ పర్సన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలియజేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి గణియా





**డోన్ / నంద్యాల, మార్చి 07(నంది పత్రిక):–** ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కొత్త బురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమం నిర్వహించనున్న ప్రదేశాలు, హెలిప్యాడ్ మైదానం, సభాస్థలి తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు నిర్వహించనున్న అడ్వాన్స్ సెక్యూరిటీ లియాజన్ సర్వేకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై ట్రయల్ రన్ నిర్వహించగా, వాటిని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందర్శించనున్న రైతు పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి సాగు పరిస్థితులు, పంటల స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి అయ్యే కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి సభాస్థలిని సందర్శించిన జిల్లా కలెక్టర్ వేదిక ఏర్పాటు, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ నరసింహులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శిల్పా మహిళా సహకార్ -నంద్యాల మహిళల గుండె చప్పుడు



## సేవలో మామకు తగ్గ కోడలు.
## పేద మహిళలను స్వశక్తితో నిలబెట్టిన .నాగిని రవి సింగా రెడ్డి.
## మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన శిల్పా మహిళా సహా కార్.

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** నంద్యాలలో ఎందరో పేద మహిళలు ఇబ్బందులు పడేవారు.కుటుంబాన్ని పోషించాలంటే ఒక్కరి వల్ల సాధ్యం కాని పరిస్థితి.మహిళల్లో ప్రతిభ ఎంతో దాగివున్న ఆపన్న హస్తం,బరోసా ఇచ్చేవారు కరువయ్యారు.వివిధ రంగాల్లో ఎంతో మెళుకువలు ఉన్న మహిళలు ఆర్థిక సమస్యలతో వారి ప్రతిభని కనపరచలేకపోయారు.మహిళలకు ఆపద్బాంధవుడిలా రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసిన శిల్పా మోహన్ రెడ్డి దృష్టిలో పడ్డారు.మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టం విలువ తెలుసుకొని అంచలంచెలుగా ఆర్థికంగా నిలదొక్కుకుని నాలా ఎవరు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఆలోచన చేశారు.కుటుంబం బాగుండాలంటే ఇల్లాలు పాత్ర ఘనమైందిగా భావించారు.ఎందరో అక్క,చెల్లెళ్ళు వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నా ఆర్థికంగా లేకపోవడంతో ఆర్థిక పరిస్థితులతోనే నెట్టుకొచ్చారు.నంద్యాలలో మహిళలు పడుతున్న ఇబ్బందులు,వారి ప్రతిభా పాటవాలు వెలికి తీస్తే వారి కుటుంబాలు బాగుపడుతాయనే ఆలోచనతో శిల్పా మహిళా సహ కార్ ఏర్పాటు చేసి ఎందరో మహిళలకు ఆర్థికంగా ఆదుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపారు.ఇది ఒక మహిళా పక్షపాతి ఆలోచన, మానవతా వాది మానస పుత్రిక, అయన ఎవరో కాదు ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చి అత్యున్నత స్థానానికి ఎదిగిన ఒక రాజకీయ కెరటం మాజీ మంత్రి వర్యులు శిల్పా మోహన్ రెడ్డి అయన మనసులో మహిళలను ఎదో ఒక విధంగా ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకుని వెళ్లాలనే ఆలోచనే ఈ శిల్పా మహిళా సహకార్ స్థాపనకు ప్రధాన కారణం. 2010 లో ఈ సుంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కేవలం మహిళలకు మాత్రమే అతి తక్కువ వడ్డీకి అనగా ప్రారంభం లో పావలా వడ్డీతో 5000 నుండి రుణాలు ఇవ్వడం జరిగింది, కాల క్రమేణా వడ్డీ తక్కువ ఉండటం వలన సంఘం నష్టాల లో ఉండటం వలన కొంత వడ్డీ పెంచాలని సహకార శాఖ సూచించడం తో 8% వడ్డీ తో ప్రస్తుతం 25 వేల వరకు కేవలం ఒకరికి ఒకరు పూచీ అనే విధానం తో సులభ వాయిదా ల పద్ధతి లో ఋణాలు అందిస్తున్న ఏకైక సహకార సంఘం .ఈ సంఘం 9 మంది మహిళా పాలక మండలి సభ్యులతో, 16 మంది మహిళా సిబ్బంది తో విజయ వంతంగా సేవలందిస్తోంది. మహిళల ఇంటివద్ద నే ఆర్థిక సేవలందించడం వలన ఇక్కడ ఋణాలు తీసుకోవడానికి మహిళలు మొగ్గు చూపుతున్నారు 10 వేల మందికి పైగా సభ్యత్వం ఉన్నటువంటి ఈ సంఘం రుణాలతో పాటు రికరింగ్ డిపాజిట్ లను ప్రోత్సహిస్తూ మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తుంది. అంతే కాక నంద్యాల , పరిసర ప్రాంత మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తో పాటు మగ్గం వర్క్, బుట్టల అల్లకం, శుభకార్యాలకు మెహందీ పెట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టి ఎందరో మహిళలు స్వయంగా సంపాదించుకుని వారి ఉనికిని చాటే విధంగా కృషి చేస్తున్నారు సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి నాగిని రవి సింగారెడ్డి.ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతి నెల తప్పకుండా ఎంత మంది దరఖాస్తు చేసుకుంటే అంత మంది మహిళలకు ఋణాలు అందిస్తూ వారి పిల్లల చదువులకు, వ్యాపారాలకు, గృహ అవసరాలకు ఒక్కటేమిటి చెప్తూ పోతే ప్రతి దాంట్లో పేరు వినిపించే శిల్పా మహిళా సహకార్ సేవలో మొదటి స్థానం సంపాదించుకుంది అని గర్వంగా చెప్పవచ్చు. అలాగే మహిళల మనస్సులో మొదటి స్థానం కలిగి వుందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు.ఈ సంఘం కార్యకలాపాలు అన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నటువంటి శిల్పా నాగిని రెడ్డి మామకు తగ్గ కోడలుగా గుర్తింపు పొందారు. నంద్యాల మహిళల తరపున "ప్రపంచ మహిళా దినోత్సవ" శుభాకాంక్షలు తెలుపుతున్నాము రా









# మహానందిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్ బెంజ్ చెన్నై రిజిస్టర్ జె.శ్రీదేవి పూజలు



**మహానంది మార్చి 07 (నంది పత్రిక):–** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ జోన్ బెంజ్ చెన్నై రిజిస్టర్ జె.శ్రీదేవి దంపతులు దైవదర్శనార్థం మహానందికి వచ్చారు.ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించుకున్నారు. దర్శనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా, వేదపండితులు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆమె వెంట ఆర్ఐ వెంకట సుబ్బారావు, తదితరులు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాల దాడులను నిరసిస్తూ మార్చి 9 న సిపిఐ ఆధ్వర్యంలో కర్నూలు లో సదస్సు జయప్రదం చేయండి.

## బి.గిడ్డయ్య.. సిపిఐ జిల్లా కార్యదర్శి,

**కర్నూలు నంది పత్రిక.....** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అమానివేయంగా యుద్ధాన్ని ప్రకటించి దాడులకు పాల్పడుతున్నాయని ఈ దాడులలో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్య కాంచతో అనేక దేశాలను బెదిరిస్తూ వారి మాట వినని దేశాలపై యుద్ధం ప్రకటించి లొంగదీసుకోవడానికి ఆ దేశాలలో కీలుబొమ్మ ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకుని పెత్తనం చేయడానికి దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాడని, ఇలాంటి అమానివేయ సంఘటనలను దుర్మార్గాలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని తక్షణమే ఇరాన్ పై యుద్ధం ఆపాలని, యుద్ధాన్ని నిరసిస్తూ, మార్చి 9వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ నందు సదస్సు జరుగుతుందని ఈ సదస్సుకు కే.ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బూడిద జమిందార్,ఆర్థిక రంగ విశ్లేషకులు పాపారావు గారు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కే. రామాంజనేయులు , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్య లు రామచంద్రయ్య పాల్గొంటారని నగర ప్రముఖులు,మేధావులు ప్రజాతంత్ర వాదులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని బి.గిడ్డయ్య ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

# రైతుల పట్ల కపట ప్రేమను మానుకోండి

## - అధికార పార్టీ నేతలపై సిపిఐ ధ్వజం




**నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయిన రైతుల పట్ల అధికార పార్టీ నాయకులు కపట ప్రేమను మానుకోవాలని, వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్. సుంకయ్యలతో కలిసి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులకు ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ఫలితం లేకపోవడంతో, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య నాయకత్వంలో మార్చి 23వ తేదీన ఫ్యాక్టరీ ముట్టడికి పిలుపునిచ్చామన్నారు. ఈ ప్రకటనతో ఉలిక్కిపడ్డ అధికార పార్టీ నాయకులు ముట్టడిని అడ్డుకుంటామని స్టేట్మెంట్లు ఇవ్వడం దుర్మార్గమని, చేతనైతే యాజమాన్యంతో మాట్లాడి రైతులకు రావాల్సిన నష్టపరిహారాన్ని ఇప్పించే చొరవ చూపాలని హితవు పలికారు. కొలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతుల నుండి వేలాది ఎకరాలను అతి తక్కువ ధరకు సేకరించారని, ఫ్యాక్టరీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాక వెలువడుతున్న కాలుష్యం కారణంగా చుట్టుపక్కల పొలాల్లో పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రంగనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావిత పొలాలను కూడా ఫ్యాక్టరీ యాజమాన్యమే కొనుగోలు చేయాలని రైతులు కోరితే, వాటిని కూడా కారుచౌకగా అమ్మాలని ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు. గత ఆరు నెలల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు తలొగ్గిన యాజమాన్యం, రైతులకు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పట్టించుకోకపోవడం వారి మొండివైఖరికి నిదర్శనమని విమర్శించారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మార్చి 23న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడిని ఖచ్చితంగా నిర్వహిస్తామని, ఈలోపు తెలుగుదేశం పార్టీ నాయకత్వం స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# కేసముద్రం(వి) ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కేసముద్రం, మార్చి 07(నంది పత్రిక):** కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించి మండల విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా, ఇతర బాధ్యతలను చేపట్టి ఒకరోజు పాఠశాల కార్యకలాపాలను నిర్వహించారు. డిఈఓగా బానోతు సూర్య తేజ, ఎంఈఓగా గట్ల మనీషా, ప్రధానోపాధ్యాయులుగా గుండెబోయిన సుస్మిత, ఉపాధ్యాయులుగా లకావత్ ఇందు, గుండెల బిందు, బట్టి దివ్య, భూక్య ధీరజ్, నిమ్మల శ్రీవేణి, మహమ్మద్ రెహనా, మహమ్మద్ రియాజ్, లకావత్ చరణ్, అటెండర్ గా కోడి రాకేష్ విధులు నిర్వర్తించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తరగతులు బోధించడం, అసెంబ్లీ నిర్వహించడం పాఠశాల వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి మార్గదర్శనం చేశారు.



# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం






**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ శ్రీ సంకల్ప్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీస్ జిల్లా ఇంచార్జి అధికారి యస్.బషిరున్నిసా బేగం , శ్రీ సంకల్ప్ పాఠశాలల అధినేత శ్రీ సుధాకర్ వారి సతీమణి రమ్యా రెడ్డి , ప్రిన్సిపల్ , బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మాతృమూర్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిని ఘన స్వాగత సత్కారాలతో సన్మానించారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థుల మాతృమూర్తులకు వివిధ వినోద క్రీడాపోటీలను నిర్వహించారు. అందులో పాల్గొన్న మహిళామణులు తమదైన సత్తాను చాటారు. అందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమానాలను బహుకరించారు. మాతృమూర్తులు పాటలు, నృత్యాలు, స్కిట్స్, ఏకపాత్రాభినయనం, మోనొయాక్షన్, సంభాషణలు, క్యాట్ వాక్ లతో తమదైన అద్భుతశైలిని ప్రదర్శించి చూపరులను అబ్బురపరిచారు. మహిళల చిత్రపటాలతో, సేల్ఫీఫోటో ఫ్రేమ్ తో రంగు రంగుల పుష్పాలతో కనువిందు చేసింది. ముఖ్య అతిధులు ప్రసంగిస్తూ దేనినైనా సాధించాలంటే అది "స్త్రీ" ద్వారానే సాధ్యమవుతుందని మహిళలు తలచుకుంటే వారికి అసాధ్యమైనది ఏదీ లేదని, స్త్రీ శక్తి ఎనలేనిదని నాటి ఝాన్సీరాణి లక్ష్మీ బాయి మొదలుకొని గగనాంతరాలకు వెళ్ళి వచ్చిన సునీతా విలియమ్స్, కల్పనా చావ్లాలను గుర్తు చేశారు. ఈ మహిళా దినోత్సవం కేవలం క్యాలండర్ లో ఒక తేదీకాదు. ఇది తరతరాల నిశబ్దాన్ని చేదించిన ఒక విజయవాదం అని సృష్టికి శ్రీకారం చుట్టిన తొలి అక్షరం "స్త్రీ" అని, మమతానురాగాలను పంచడంలో, సహనంలో సమయస్ఫూర్తిలో మహిళలకు సాటిలేరని తెలిపారు. ఓ బిడ్డగా, సోదరిగా, తల్లిగా, భార్యగా, కోడలిగా వివిధ పాత్రలలో తనదైన బాధ్యతలను నిర్వర్తిస్తూ అహర్నిశలు వారి కోసం తపన పడే తపస్వి "స్త్రీ" అని తెలిపారు. ఈ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య ముగిసినది. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం వారు పేరుపేరున ధన్యవాదములు తెలియజేశారు.




# జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీనియర్ మహిళా నాయకురాలు పోతిరెడ్డి కృష్ణమ్మకు ఘన సన్మానం



**పోరుమామిళ్ల మార్చి 7 ( నంది పత్రిక ):**జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ మహిళా నాయకురాలు పోతిరెడ్డి కృష్ణమ్మను కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ, 1970 సంవత్సరంలో కడపకు చెందిన కోటిరెడ్డి రామసుబ్బమ్మ శిష్యురాలిగా ఆమె మార్గదర్శకత్వంలో పనిచేయడం ప్రారంభించానని తెలిపారు. మహిళలు సమాజంలో ఆదర్శంగా నిలవాలి, రాజకీయాల్లో ముందుకు రావాలని రామసుబ్బమ్మ ఇచ్చిన ప్రేరణతో ప్రజాసేవలోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత శంకవరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలిగా, శంకవరం గ్రామ పంచాయతీ సర్పంచిగా సేవలందించినట్లు చెప్పారు. అలాగే కడప జిల్లా మహిళా మండలి ఫెడరేషన్ అధ్యక్షురాలిగా, సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డు కడప జిల్లా సభ్యురాలిగా రెండుసార్లు పనిచేసినట్లు తెలిపారు. భారత్ సేవా సమాజ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా, కడప జిల్లా హరిజన సేవా సంఘం అధ్యక్షురాలిగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించినట్లు వెల్లడించారు. అదనంగా ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా, ఆచార్య ఎన్.జి. రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడ్వైజరీ కమిటీ బోర్డు సభ్యురాలిగా, జిల్లా మైత్రి సంఘం సభ్యురాలిగా కూడా సేవలందించినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవుల్లో నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు సేవలందించడం తనకు గర్వకారణమని కృష్ణమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# చొప్పరి వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



**కేసముద్రం, మార్చి 07(నంది పత్రిక):**భారత కమ్యూనిస్టు పార్టీ కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు చొప్పరి వెంకటయ్య ఇటీవల హఠాన్మరణం చెందగా శనివారం సంస్మరణ సభ పూజారి రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటన్నారు. గత 50 ఏళ్లుగా కేసముద్రం మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ భూస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడిన గొప్ప వ్యక్తి వెంకటయ్య అన్నారు. ఈ ప్రాంతంలో భూ పోరాటాలు, తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాలలో చెరగని ముద్ర వెంకటయ్య వేశారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, పంజాల రమేష్, వెంకటయ్య కుమారుడు సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, పూజారి రవి, భూలోక రెడ్డి, కముటం ఉపేందర్, మంద భాస్కర్, వీరస్వామి, చొప్పరి మల్లయ్య, మడత నారాయణ, భూక్య శ్రీను, సాయి, బండి వాసు, పెరుగు కుమార్, పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, తండ సందీప్, కేదాసు రమేష్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, అశోక్, లింగ్యనాయక్, తండ సతీష్ పాల్గొన్నారు



# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 7 నంది పత్రిక** భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్ లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం సాధారణ తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌను వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి సూపరింటెండెంట్ మత్రాపు సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ తరఫున మరపట్ల శ్యామ్, జనసేన పార్టీ తరఫున బి.జయశివ, బహుజన సమాజ్ వాది పార్టీ తరఫున కరుణాకర్, బిజెపి పార్టీ తరఫున కోమటి రవికుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బ్రహ్మోత్సవాలలో మూడవ శనివారం పూజలు.





**కేసముద్రం, మార్చి 07(నంది పత్రిక):**కేసముద్రం మండలం లోని తాళ్లపూసపల్లి గ్రామం లోని స్వయంభూ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ శనివారం లక్ష పుష్పాలతో సహస్ర నమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారాన్నారు. గతంలో ఇక్కడ స్వామి వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు.

# శ్రద్ధ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**కీసర : (నంది.పత్రిక). మార్చి 7.** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కీసరలో ఉన్న శ్రద్ధ కళాశాలలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, కీసర మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ వేదితే రమేష్ గుప్తా దంపతులు, మాజీ సర్పంచ్ మాధురి వెంకటేష్ ముదిరాజ్ లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మహిళలకు, లెక్చరర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని దీంతో సమాజం అభివృద్ధి చెందుతుందని వారు కొనియాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో ఒక ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.



# కేసముద్రంలో ఎరువుల దుకాణాలు, పంటలను సందర్శించిన వ్యవసాయాధికారులు.





**కేసముద్రం, మార్చి 07(నంది పత్రిక):**కేసముద్రం మండలం లోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి శనివారం తనిఖీ చేసి ప్రతి డీలరు రైతులకు యూరియాను విధిగా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని తెలిపారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్, పిఓఎస్ బ్యాలెన్స్, గోదాం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం కేసముద్రం మండలం లోని తౌర్యతండ గ్రామ శివారులో వరి పంట క్షేత్రాలను గ్రామ రైతులతో కలిసి సందర్శించారు. ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, పాము పొడ తెగులు, మోగి పురుగు, జింక్ లోపాలను గమనించి, అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారి చేయాలని, పొడ తెగులు నివారణకు ప్రొపికొనోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 1 మిల్లీమీటర్, మొగి పురుగు నివారణకు కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ అనే పురుగు మందు లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని, సూక్ష్మధాతు జింకు లోపాన్ని నివారించడానికి చీలేటెడ్ జింకు ఒక గ్రాము లేదా రెండు గ్రాములు ముడి జింకు కలిపి పిచికారి చేసి పైన తెలిపిన తెగుళ్లు, పురుగులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న, రైతులు ముడావత్ బుజ్జి శంకర్, రాజ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి మహిళా దినోత్సవ వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయాలి



### మార్చి 8న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
### అమరావతి నుండి ముఖ్యమంత్రి ప్రసంగం లైవ్ టెలికాస్ట్‌కు ఏర్పాట్లు చేయాలి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 7, నంది పత్రిక** మార్చి 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణకు జిల్లా కేంద్రంలో విష్ణు కాలేజీ మెయిన్ ఆడిటోరియంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలపై శనివారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొనారు. జిల్లా స్థాయి కార్యక్రమంతో పాటు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కూడా మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మరియు నియోజకవర్గ స్థాయిలో లైవ్ టెలికాస్ట్ చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. ఆయా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్‌డీఏ ఏపీఎంలు, పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేయాలని, ముఖ్యంగా మహిళా వ్యాపారవేత్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెల్ప్‌లైన్ 112 టోల్ ఫ్రీ సేవలు, గృహహింస నిరోధం, వన్ స్టాప్ సెంటర్ సేవలు, బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించే ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి టీమ్, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖల రుణాలకు సంబంధించిన ప్రదర్శనశాలలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యాపార రంగంలో మంచి పేరు తెచ్చుకున్న మహిళా వ్యాపారవేత్తలను వేదికపైకి ఆహ్వానించి వారి విజయ గాథలను వివరింపజేసి, వారికి ప్రశంసా పత్రాలు అందజేయాలని తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా మరియు మండల స్థాయి కార్యక్రమాల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, అంబులెన్స్ వాహనాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో శానిటేషన్ మరియు తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జ్ అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. పోలీస్ శాఖ బందోబస్తు మరియు లా అండ్ ఆర్డర్ పరిస్థితులను పర్యవేక్షించాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి డి.శ్రీలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ ఎమ్ఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, సిపిఓ కె.శివ పార్వతి, మెప్మా అధికారి నాని బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.



## "బాల్య వివాహ విముక్తి రథం" అవగాహన యాత్ర 15 రోజుల్లో సుమారు 1,250 కిలోమీటర్లు ప్రయాణించి 250 గ్రామాలను సందర్శించి అవగాహన కల్పించింది.



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 7 నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న "బాల్య వివాహ విముక్తి రథం" అవగాహన యాత్ర వేగంగా కొనసాగుతోంది. భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 100 రోజుల ఇంటెన్సివ్ అవగాహన ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. రథయాత్ర ప్రారంభించిన గత 15 రోజుల్లో రథం సుమారు 1,250 కిలోమీటర్లు ప్రయాణించి 250 గ్రామాలను సందర్శించింది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 5 లక్షల మంది ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించబడింది. చైల్డ్ రైట్స్ అడ్వాకాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రచారం మూడు దశల్లో సాగుతోంది. విద్యాసంస్థలు, మతపెద్దలు, పంచాయతీలు, అలాగే వివాహాలకు సంబంధించిన సేవా ప్రదాతలను నిమగ్నం చేస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు. ప్రజలతో బాల్య వివాహాలను నిరాకరించే ప్రతిజ్ఞ చేయించి, సంబంధిత చట్టపరమైన నిబంధనల గురించి వివరించారు. డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబీ, డైరెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహం అనేది ఒక సామాజిక దురాచారం మాత్రమే కాకుండా చట్టపరంగా శిక్షార్హమైన నేరం అని తెలిపారు. బాల్య వివాహం బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు మరియు సమాజం కలిసి పనిచేస్తే "బాల్య వివాహ రహిత పశ్చిమ గోదావరి జిల్లా బాల్య వివాహ రహిత భారతదేశం" లక్ష్యం సాధ్యమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుంది



### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ
### మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి:
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం( కాళ్ళ:) బ్యూరో చీఫ్ మార్చి 7 నంది పత్రిక**

సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం మహిళలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలికకు ( హెచ్ పి వి) వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. కాళ్ళ మండలం పెదఅమిరం వెస్ట్ బెర్రీ ఉన్నత పాఠశాలలో శనివారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316 జి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వికల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. భీమవరం నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, దేశం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. 9 నుండి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలికకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వికల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. సుమారు రూ.32 వేల విలువైన ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్‌ను మంత్రి అభినందించారు. 914 సంవత్సరాల బాలికలకు రెండు డోసులు, 1445 సంవత్సరాల మహిళలకు మూడు డోసులు ఇవ్వడం ద్వారా సర్వికల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. లయన్స్ క్లబ్ చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం స్థానిక అక్షర ఆసుపత్రిలో వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం 9 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు ఈ వ్యాక్సిన్ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా ఈ వ్యాక్సిన్ అందించడం అభినందనీయమన్నారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాలికలు, మహిళలు సర్వికల్ క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా ఈ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చున్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. మహిళలు తమ పరిసర ప్రాంతాల్లో కూడా ఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలని కోరారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.పాపారావు నాయుడు, లయన్స్ ప్రతినిధులు సి.హెచ్. కృష్ణంరాజు, ఎం.శ్రీనివాస్, డి.సుబ్బారావు, ఆర్వీఎస్ సూర్యనారాయణ రాజు, కె.వేణుబాబు, ఎ.సుధాకర్ రెడ్డి, పి.సుభాష్ బాబు, వి.విజయ్ కుమార్ రాజు, ఎం.శ్రీరామ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు



## విబి-జి రామ్ జి జన్-సంవాద్ అవగాహన కార్యక్రమాలు ప్రారంభం

### చట్టంపై గ్రామీణ ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి
### గోడపత్రిక, కరపత్రాలు ఆవిష్కరణ - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 7, నంది పత్రిక** వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ & అజీవికా మిషన్ గ్రామీణ్ చట్టంపై జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రజలలో ఆరు వారాలపాటు విస్తృత అవగాహన కల్పించేందుకు "విబి-జి రామ్ జి జన్-సంవాద్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పథకం ప్రచారంలో భాగంగా రూపొందించిన గోడపత్రికలను, కరపత్రాలను సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రచారం చేయడానికి ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చట్టం గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఉపాధి హామీతో పాటు, శ్రామికుల హక్కులను బలోపేతం చేస్తుందని, ప్రతి అర్హత కుటుంబానికి పథకం చేరేలా అందరూ కృషి చేయాలని తెలిపారు. వారం వారీ కార్యక్రమాలు1వ వారం (2528 మార్చి): "అపోహలు ఎం వాస్తవాలు" మీడియా ద్వారా చట్టంపై అవగాహన.

2వ వారం (0207 ఏప్రిల్): శ్రామికుల హక్కుల పరిరక్షణపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు.

3వ వారం (0914 ఏప్రిల్): గ్రామ సభల్లో చట్ట అవగాహన చర్చలు, గోడ రాతలు.

4వ వారం (1621 ఏప్రిల్): పాఠశాలల్లో చిత్రలేఖన పోటీలు, అవగాహన ర్యాలీలు.

5వ వారం (2328 ఏప్రిల్): పంచాయతీ రాజ్ ప్రతినిధులతో అవగాహన సమావేశాలు.

6వ వారం (2930 ఏప్రిల్): 100 రోజులు పూర్తి చేసిన శ్రామికులకు సన్మానం.


ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.కె.సి.హెచ్.అప్పారావు, డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా




**కడప బ్యూరో చీఫ్, మార్చి 7 నంది పత్రిక:** పదవ తరగతి పరీక్షలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేలా బోర్డు నిబంధనల మేరకు అన్ని రకాల చర్యలను పక్కాగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పరీక్షల నిర్వాహక అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత నిర్వహక అధికారులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జేసీ డా. నిధి మీనా తో పాటు పాఠశాల విద్య ఆర్జేడీ శామ్యూల్, ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 28,158 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలు మార్చి 16 తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలోని 169 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పబ్లిక్ పరీక్షలను సర్వీస్ కమిషన్ పరీక్షల తరహాలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో గుర్తించిన 9 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలపైకి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల పర్యవేక్షణ ఆషామాషీగా జరిగితే పబ్లిక్ పరిక్షల నిర్వహణకే అర్థం ఉండదన్నారు. అదేవిధంగా ఆ పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, టాయిలెట్స్, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు వెంటిలేషన్ అన్నీ సక్రమంగా ఉండేలా జిల్లా యంత్రాంగం 18 శాఖల సమన్వయ సహకారంతో ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరుగుతోందన్నారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖ, మెడికల్, విద్యుత్, పోస్టల్ శాఖలు వారికి సబందించిన విధులను బాధ్యతగా నిర్వర్తించి పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని జాగ్రత్తలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్య నిర్వాహకులు తీసుకోవలసిన జాగ్రత్తలు విధులు తదితరాంశాలపై మాస్టర్ ట్రైనర్ రెహమాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శంశుద్దీన్, డిప్యూటీ డీఈవోలు రాజశేఖర్ రెడ్డి, మీనాక్షి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ సాంబశివ రెడ్డి, డిసిఈబి చైర్మన్ చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు, డిపార్డమెంటల్ అధికారులు, ఎంఈఓలు పాల్గొన్నారు.



## రెండో రోజు కొనసాగిన దేహదారుడ్య పరీక్షలు.

**కర్నూలు నంది పత్రిక....** ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన అభ్యర్థులకు రెండో రోజు కూడా దేహదారుడ్య మరియు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈరోజు మొత్తం 21 మందికి నిర్వహించగా. మొత్తం 42 మంది ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లగా జోన్ 4 కు ఎంపికవగా 41 మంది దేహదారుడ్య పరీక్షలకు హాజరయ్యారు. వీరందరికీ జూన్ 12వ తేదీన నియామక పత్రాలు డిప్యూటీ కమిషనర్ పి శ్రీదేవి అందజేయనున్నారు.



# వైసీపీ నేతల అక్రమాలపై ప్రజా వేదికలో మంత్రి అచ్చెన్నాయుడుకి ఫిర్యాదు

**చట్టబద్ధమైన భూమిని లాక్కునే యత్నం..**
**న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**రీ-సర్వేలో వారసత్వ భూమి**
**మాయం..చర్యలు తీసుకోవాలంటూ వినతి**
**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి**
**కృషి చేసిన మంత్రి అచ్చెన్న**



అమరావతి/మంగళగిరి బ్యూరో చీఫ్, మార్చి 7:నంది పత్రిక ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన సునీత శనివారం. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ భూమిని స్మశానం కోసం తీసుకోవడంతో ప్రభుత్వం 21-08-2012న అసైన్‌మెంట్ కమిటీ ద్వారా సర్వే నంబర్ 154/2లో 2.50 ఎకరాల భూమిని తమకి కేటాయించింది. సాగును గుర్తిస్తూ 06-06-2019న ఆర్.డి.ఓ ఈ భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తూ తమకు స్వాధీనం చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా అప్పట్లో ప్రక్రియ నిలిచిపోగా ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వంలోని కొందరు వైసీపీ నాయకులు ఆ భూమిని అక్రమంగా ఆక్రమించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం శివగంగాపురం గ్రామానికి చెందిన కుమారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..2006వ సంవత్సరంలో ప్రభుత్వం సర్వే నెంబర్ 147/2లో 2 ఎకరాల భూమిని డి-పట్టా రూపంలో మంజూరు చేసింది. అప్పటి నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్నాను. అయితే గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన ఎం. గంగయ్య కుమారుడు ఎం. సుబ్బయ్య అతని అనుచరులు భూమి వద్దకు వచ్చి నానా భూతులు తిడుతూ, దౌర్జన్యానికి దిగుతున్నారు. ఈ భూమిపై హక్కు కోరుతూ ఎం. సుబ్బయ్య తప్పుడు ఫిర్యాదులతో కలెక్టర్ ని సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అని అన్నారు.ఇప్పటికే అధికారులు వచ్చి పత్రాలను పరిశీలించి వెళ్లినప్పటికీ సుబ్బయ్య గ్రూపు మాత్రం పదేపదే వచ్చి దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. చట్టబద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటున్నాను. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. కానీ సుబ్బయ్య, అతని అనుచరులు మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కృష్ణా జిల్లా వీరులపాడు మండలం చట్టన్నవరం గ్రామానికి చెందిన సాయి ప్రమోద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తాత యడ్లపల్లి పిచ్చయ్య నుండి సంక్రమించిన ఆస్తి ఖాతా నెం: 395 లో మొత్తం 8.11 ఎకరాల భూమి ఉంది. దీనికి సంబంధించిన అన్ని రికార్డులు, పాత పాసుపుస్తకాలు తన వద్ద ఉన్నాయి. సర్వే నెం. 31-2ఏ లో 0.60 సెంట్లు, సర్వే నెం. 31-2 లో 1.01 ఎకరం, సర్వే నెం. 31-6 లో 6.50 ఎకరాలు ఉంది. విజయవాడలో డాక్టరుగా విధులు నిర్వహిస్తుండగా తనకు సమాచారం లేకుండానే గత ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వేలో సరిహద్దు రాళ్లను మార్చివేశారు. కొత్త రికార్డుల ప్రకారం (ఎ్రా.వీ నెంబర్లు 200, 205, 206) మొత్తం భూమిని కేవలం 7.70 ఎకరాలుగా చూపిస్తూ 0.41 సెంట్ల భూమిని తగ్గించి రికార్డుల్లో నమోదు చేశారు. స్థానిక ఎంఆర్ఓ కి కూడా ఫిర్యాదులు అందజేశాను. మండలం సర్వేయర్ రెండుసార్లు వచ్చి చూసినా ఎటువంటి పరిష్కారం చూపలేదు. విచారకరమైన విషయం ఏమిటంటే 2026 జనవరి 8న కొత్త పాసుపుస్తకం ఇచ్చినప్పటికీ సమస్యను పరిష్కరించకుండా పాత తప్పుడు వివరాలనే మళ్లీ ప్రింట్ చేసి ఇచ్చారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం ములూరు గ్రామానికి చెందిన గురవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారులతో కలిసి కూలీ పనుల ద్వారా వచ్చిన సంపాదనను అదే గ్రామానికి చెందిన డి. సోమశేఖర్ వద్ద 2020 నుండి చీటీలు కడుతున్నాను. 2025 మే నెలలో ఒక చీటీ పాడగా రావాల్సిన రూ. 5,55,000 ఇవ్వకుండా సోమశేఖర్ తమని తిప్పించుకున్నారు. జూన్ 10, 2025న తన డబ్బులు అడిగేందుకు సోమశేఖర్ ఇంటికి వెళ్లగా ఆయనతో పాటు భార్య, కుమారుడు సుధీర్, కుమార్తె లక్ష్మీప్రియ, బాలకృష్ణ కలిసి తనపై దౌర్జన్యానికి దిగారు. వీధిలోనే అందరూ చూస్తుండగా ఆమె కుమారుడిని బూతులు తిడుతూ కొట్టారు. అంతటితో ఆగక ముందుగానే సిద్ధం చేసుకున్న 5 లీటర్ల పెట్రోలును పోసి నిప్పంటించి చంపే ప్రయత్నం చేశారు. అదృష్టవశాత్తూ సమయానికి పోలీసులు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితులు రెండు రోజుల్లో డబ్బులు ఇస్తామని రాసిచ్చి కేసు నుండి తప్పించుకున్నారు. ఆ తర్వాత కేవలం రూ. 2,25,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సెప్టెంబర్ 5, 2025న పూర్తయిన రెండో చీటీ (రూ. 6,25,000) తో కలిపి మొత్తం రూ. 9,55,000 గత ఐదు నెలలుగా అడుగుతున్నా ఇవ్వకుండా బెదిరిస్తూ మోసం చేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. గుంటూరుకు చెందిన బట్టా శివ రామకృష్ణ శ్రీను ప్రసాద్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. స్థానిక యాదవ హైస్కూల్ జూనియర్ కాలేజీలో సెక్రటరీ మైలా అంజయ్య ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేశారు. గత 10 ఏళ్లుగా జనరల్ బాడీ మీటింగ్‌లు నిర్వహించకుండా కమిటీ సభ్యుల సంతకాలను సెక్రటరీ ఫోర్జరీ చేసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు. 10 ఎయిడెడ్ టీచర్ పోస్టులకు ఒక్కొక్కటి రూ. 25-30 లక్షల వరకు వసూలు చేసి అక్రమ నియామకాలు చేపట్టారు. స్కూల్ షాపుల అద్దెలు, జూనియర్ కాలేజీ లీజు ద్వారా వచ్చే ఆదాయాన్ని స్కూల్ అభివృద్ధికి కాకుండా సెక్రటరీ తన సొంతానికి వాడుకుంటున్నారు. సుమారు 2 కోట్ల రూపాయల పాఠశాల నిధులతో పాత గుంటూరులో అక్రమ ఆస్తులు కూడబెట్టారు. టీచర్ల జీతాల్లో వాటాలు అడుగుతూ, ఇవ్వని వారిని సస్పెండ్ చేస్తానని బెదిరింపులకు దిగుతున్నారు. దాతలు విద్య కోసం ఇచ్చిన ఆస్తులను స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్న సెక్రటరీపై కఠిన చర్యలు తీసుకోవాని పాఠశాల రికార్డులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాడు. ఎన్టీఆర్ జిల్లా గోల్లపూడికి చెందిన రవికుమార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 542/ఇలో గల తన స్వగృహంలో నివసిస్తున్నాను. ఇంటి వెనుక బుల్లా మల్లేశ్వరరావు అనే వ్యక్తి నివాసం ఉంటున్నారు. ఇద్దరి ఇళ్లకు పంచాయతీ రోడ్డు నుండి నడుచుకోవడానికి తూర్పు వైపు మూడు అడుగుల ఉమ్మడి దారి ఉంది. తన ఇంటి చుట్టూ రక్షణ కోసం మూడు అడుగుల ఖాళీ స్థలాన్ని వదిలిపెట్టాను. గత జనవరి 27, 2026న తను ఆఫీసుకు వెళ్లిన సమయంలో బుల్లా మల్లేశ్వరరావు తనకు చెందిన మూడు అడుగుల ఖాళీ స్థలంలోకి ఎవరూ వెళ్లకుండా రెండు వైపులా అక్రమంగా గోడలు నిర్మించారు. దీనివల్ల తన ఇంటి వెనుక భాగానికి వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. ఈ విషయంపై వెంటనే భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి ఇది రెవెన్యూ సంబంధిత సమస్య కావడంతో విజయవాడ రూరల్ తహశీల్దార్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. చిత్తూరు జిల్లా నింద్ర మండలం కావనూరు గ్రామానికి చెందిన మనోహర్ నాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 25-6 విస్తీర్ణం 0.34 సెంట్లు, సర్వే నెం. 26-18: విస్తీర్ణం 0.48 సెంట్లు, సర్వే నెం. 121-3 విస్తీర్ణం 0.24 సెంట్లు పిత్రార్జితంగా సంక్రమించింది. తమ స్వాధీనంలో ఉన్నాయి. ఈ భూములను లేట్ బి. సుబ్రహ్మణ్యం భార్య బి. భారతి తన పేరిట ఆన్‌లైన్‌లో (ఖాతా నెం. 761, ఎల్.పి. నెం. 443,649) నమోదు చేసుకున్నారు. అలాగే సర్వే నెం. 121-3 (ఎల్.పి. నెం. 1055) ని రాజేంద్రప్రసాద్ భార్య జమున తన పేరిట ఆన్‌లైన్‌లో ఎక్కించుకొని భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఎం.ఆర్.ఓ ని వివరణ కోరగా "నా కంటే ముందున్న వారు ఇది నమోదు చేశారు, మీరు ఆర్.డి.ఓ కి ఫిర్యాదు చేసి కేసు వేసుకోండి అని బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చారు. దీనిపై కేసు వేసి 4 సంవత్సరాలు గడిచినా వాయిదాల చుట్టూ తిరగడమే తప్ప ఫలితం లేదు. ప్రస్తుతం ఈ సర్వే నెంబర్లు ఆన్‌లైన్‌లో బ్లాక్ లిస్ట్లో ఉన్నాయి. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



మద్రిపాడు మార్చి 07నంది పత్రిక : మద్రిపాడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిలా ప్రేమను పంచి,గురువుగా విజ్ఞానంతో పాటు విలువలు బోధించి,వారిఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ఎంతో ఆదర్శప్రాయులని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి,మద్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,చిలకపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతీ కేశవరెడ్డి,మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్న చైర్మన్ చలం రెడ్డి.



బేతంచెర్ల మార్చి 7 ( నంది పత్రిక ). బేతంచెర్ల మండలం కొలుములపల్లె గ్రామంలో బేతంచెర్ల నగర పంచాయితి చైర్మన్ సి హెచ్. చలం రెడ్డి శనివారం నాడు గ్రామ యువ క్రీడాకారులతో కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగ పడటమే కాక, ఉద్యోగ అవకాశలకు కూడా తొడ్పాడు నందిస్తాయని, శరీరం ధడత్వంగా ఉంటుందని, క్రికెట్ క్రీడాకారులకు ఆటలో మెలుకువలు నేర్పించారు. క్రీడాకారులకు తన వంతు సహాయంగా క్రికెట్ కిట్లు అందజేశారు. కొలుముల పల్లె యువకులు చైర్మన్ చలం రెడ్డి అందజేసిన సహకారాన్ని మరువ లేమని క్రికెట్ ఆటను,ఆయన స్ఫూర్తిని తీసుకొని, ఆటలో మంచి ప్రావిణ్యత కొరకుసాధన చేస్తామని, సంతోషంతో చైర్మన్ కు కృతజ్ఞత ఆభివందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు కిరణ్, సామ్రాట్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**
**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



కర్నూలు నంది పత్రిక.... ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి మార్చి 6 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**ఈ క్రింది విధంగా** ఓవర్ స్పీడ్ చేసిన 1,763 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 1,590 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 421 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,538 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,928 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.



# నూతన జీవితాన్ని అలవర్చుకోవాలి-బిషప్ గోరంట్ల జ్వాన్నేస్



**నంద్యాల ఆరోగ్య మాత పుణ్యక్షేత్రంలో**
**ఘనంగా తపస్సుకాల ప్రార్థనలు**
**విశాఖపట్నం హోలీ స్పిరిట్ ప్రేయర్**
**టీం ఆధ్వర్యంలో ప్రత్యేక కూడికలు**
**భక్తితో దేవుడిపై విశ్వాసం కలిగి**
**జీవించాలని పిలుపు**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 07 ( నంది పత్రిక ) సమాజ శ్రేయస్సులో సంఘస్తులు శాంతి సమాధానం కలిగి జీవించాలని, హృదయ పరివర్తన కలిగి నూతన జీవితాన్ని అలవర్చుకోవాలని కర్నూలు మేత్రాసనం పీఠాధిపతి గోరంట్ల జ్వాన్నేస్ పిలుపునిచ్చారు. దేవుడితో సఖ్య పడాలని, ప్రపంచ శాంతి సమాధానం కోసం దేవుడికి నిత్య ప్రార్ధనలు చేయాలని ఆయన కోరారు. నంద్యాల పట్టణం డేనియల్ పురం గేటు సమీపంలోని పరిశుద్ధ ఆరోగ్య మాత పుణ్యక్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కూటముల కార్యక్రమంలో పీఠాధిపతి గోరంట్ల జ్వాన్నేస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశాఖపట్టణానికి చెందిన హోలీ స్పిరిట్ ప్రేయర్ టీం ఆధ్వర్యంలో ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కె. దేవస్య జోసెఫ్ పర్యవేక్షణలో ప్రార్థన కూడికలు పెద్ద ఎత్తున నిర్వహించారు. కూడికలకు విచారణ సంఘస్తులతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన దివ్యబలి పూజలో బిషబ్ మాట్లాడుతూ భక్తితో 40 రోజుల తపస్సుకాల దినాలను ప్రార్థనలతో గడపాలని సూచించారు. ఉపవాసం చేయడం ద్వారా తగ్గింపు కలిగి దేవుడికి దగ్గర కావడంతో పాటు ఆత్మీయ బలాన్ని, దేవుడి శక్తిని పొందుకుంటామన్నారు. ఉపవాసం వల్ల దేవుడితో ప్రత్యేకత కలిగి ప్రార్థించడం వల్ల దేవుడు మన పక్షాన నిలబడి కార్యాలను సఫలం చేస్తాడని తెలిపారు. ఉపవాస రోజుల్లో లోకాచారాలకు లోబడి లోక క్రియలకు దూరంగా ఉండాలన్నారు. ఉపవాసం చేసిన పౌలు నేత్రలు తెరువపడ్డాయని, సింహపు బోనులో నుంచి దానియేలు రక్షింపబడ్డారని, మూడు రోజులు ఉపవాసంతో ఎస్తేరు యూదా గోత్రంలోని తన జనాంగాన్ని రక్షించుకొని దేవుడు గొప్ప పొందినదని, రాత్రి పగలు ఉపవాసం చేసిన మోష పది ఆజ్ఞలు, ధర్మశాస్త్రాన్ని పొందుకున్నారని ఆయన ఉదహరిస్తూ ఉపవాస ప్రత్యేకతలను వివరించారు. అనంతరం నంద్యాల విచారణ గురువు కె. దేవస్య జోసెఫ్ మాట్లాడుతూ ఉపవాస దినాల్లో ప్రార్థన జీవితాన్ని గడుపుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. నిత్య ప్రార్థనలు, దానధర్మ క్రియలను పాటిస్తూ సంతోషంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు ప్రభువు కూడా 40 రోజులపాటు ఉపవాసం చేసి పరిశుద్ధాత్మ శక్తిని పొందాడని, ఉపవాసం చేయడం ద్వారా శ్రమలను



కూడా జయించవచ్చని ఆయన సూచించారు. దివ్య పని పూజా కార్యక్రమంలో సంఘ పెద్దలు, చర్చి సిస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.



# అన్నిరంగాల్లో ఎఐ విప్లవం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్నిరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డ్ఇన్' తాజా పరిశోధనలో వెల్లడైంది. తమ వ్యాపారాలను మరింత విస్తరించడానికి వీరు 'ఏఐ ఆధారిత ఆటోమేషన్', స్మార్ట్ వర్క్‌ఫ్లోలు మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తమ సంస్థల్లో 'డిజిటల్ పరివర్తన'కు నాంది పలుకుతున్నారు. దీనిపై లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్, ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ.. 'భారతదేశంలోని మహిళా ఉద్యోగులు ఏఐ సాధనాలను ఉపయోగించడంలో బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ.. లేబర్ మార్కెట్ వాస్తవ పరిస్థితులు మాత్రం కాస్త నిరాశజనకంగానే ఉన్నాయి. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో మహిళా కార్మికుల భాగస్వామ్యం ఇప్పటికీ 28.1శాతంతో చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేవలం సాంకేతికత ఒక్కటే సరిపోదు. అయితే ఇక్కడో ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే... ఇప్పటికే విధుల్లో ఉన్న అనేక మంది మహిళలు ఏఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మరింత ఉత్పాదకతను సాధించే సాధనంగా వారు ఏఐని చూస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అవసరమైన ఏఐ నైపుణ్యాలను వారు వేగంగా అందిపుచ్చుకుంటున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**మహిళా పోలీసులకు ఆటల పోటీలు.**

కర్నూలు నంది పత్రిక... అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పర్యవేక్షణలో మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో మహిళా పోలీసు అధికారులకు , సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు.టగ్ ఆఫ్ వార్ , షాట్ పుట్ త్రో బాల్, టెన్నికాయిట్ మ్యూజికల్ చెయర్స్ వంటి ఆటల పోటీలు నిర్వహించారు . నిత్యం పోలీసు విధుల్లో ఉండే పోలీసులకు ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు చాలా దోహదపడతాయని, ఇవి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పోలీసు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, మహిళా పి ఎస్ సి ఐ రామయ్య నాయుడు, డి టి ఆర్ బి సి ఐ ఆదిలక్ష్మీ, ఆర్ఐ నారాయణ, ఆర్ ఎస్ ఐ మహాలక్ష్మీ, ఏ ఆర్, శక్తి టీం, హోంగార్డ్స్ మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయి పర్యటనల్లో నిర్లక్ష్యం గుర్తిస్తే చర్యలు

**డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపులైన్ల మార్పు చేయాలి**

**వీలైనంత త్వరగా సర్వే చేసి ప్రతిపాదనలు రూపొందించాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు నంది పత్రిక.....** క్షేత్రస్థాయి పర్యటనల్లో ఎక్కడైనా నిర్లక్ష్యం గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులు, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్ల మార్పు ప్రక్రియపై సమీక్షించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన డీఈలు, ఏఈలు పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ తీసుకోవాలని, మరింత జాప్యం జరిగితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా సర్వే నిర్వహించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో అతిసారం వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. తాగునీటి పైప్‌లైన్లు డ్రైనేజీ కాలువల్లో ఉండటం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటి మార్పు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే, ప్రజలు సైతం డ్రైనేజీ కాలువల్లో కనెక్షన్ పైప్‌లైన్లు ఉంటే, అవసరమైన సామాగ్రి అందిస్తే మున్సిపల్ సిబ్బంది ఉచితంగా పైపులను మారుస్తారన్నారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ నిధులు నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసేలా విధివిధానాలు తయారుచేయాలి.

**ఎప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి.**

**రైతు వేదికలపై రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్.**

**ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులను తెప్పించి, నిల్వ ఉంచుకోవాలని అధికారులకు, మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశం.**



వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు.మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఎల్ అండ్ టీ 'స్ఫూర్తి' ప్రారంభం

మహిళా దినోత్సవం సందర్భంగా, దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్, గతంలో ఎల్ అండ్ టీ ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలువబడిన సంస్థ 'స్ఫూర్తి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎల్ అండ్ టీ ఫైనాన్స్ థర్డ్ పార్టీ ప్రొడక్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్-అర్బన్ సెక్యూర్డ్ అసెట్స్ మిస్టర్ జినేష్ షా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గృహ ఆస్తి కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించడం లేదా వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం ఆస్తిపై రుణం అందించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తిస్తూ వ్యాపారం లేదా వృత్తిని స్వతంత్రంగా లేదా సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళలకు మద్దతు ఇవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభ దశలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, పూణే, అహ్మదాబాద్, కోల్‌కతా, హైదరాబాద్ వంటి ప్రధాన మెట్రోపాలిటన్ నగరాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు.

# ధర్మాన్ని ఆచరించడమంటే దైవాన్ని ఆశ్రయించినట్లే

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**



**పగిడ్యాల. మార్చి 07 . (నంది పత్రిక ):** ధర్మాన్ని ఆచరించడమంటే దైవాన్ని ఆశ్రయించినట్లేనని, ధర్మము దైవము వేరుకాదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం, పాతముచ్చుమర్రిలోని శ్రీ శాంభవీ సహిత సంగమేశ్వరస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భక్తుల నుద్దేశించి ప్రవచించారు. భగవద్గీత ప్రచారకులు వి. నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాంలో గ్రామపెద్దలు కాటం వెంకటరామి రెడ్డి, కాటం సుదర్శనమ్మ, అశోక్ బాబు, తలారి నాగన్న, భార్గవ్, గొల్ల నాగభూషణం, కె. బాలనారాయణ,కె. సుబ్బారావు, పి. పరమేశ్వర రెడ్డి,బి. నరేంద్రారెడ్డి, సంగెం శ్రీరాములు, హుసేనమ్మ, బి. సత్యమ్మ, కమ్మరి ప్రమీలమ్మ, పూజారి లక్ష్మయ్యాచారి, అచ్చన్న, అంబటి శివ శంకరరెడ్డితో భజన మండలి సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**హుజురాబాద్ టౌన్ మార్చ్ 07 :** హుజురాబాద్ పట్టణంలో శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 1, 3, 6, 9, 25 వార్డుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మురికికాలువలను శుభ్రపరచడంతో పాటు చెత్త చెదారాన్ని తొలగించారు. మోడల్ చెరువు కట్ట వెంబడి, మెట్లపై పేరుకుపోయిన చెత్తను కూడా పారిశుద్ధ్య సిబ్బంది తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోంటాల సుహాసిని, కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం కోసం శంకుస్థాపన.

నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50 సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, రాధిక జైస్వాల్, పి లక్ష్మణ చారి, ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

## అల్లు శిరీష్ వివాహ వేడుకకు మంత్రి నారా లోకేశ్

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, యువ హీరో అల్లు శిరీష్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. నిన్న రాత్రి హైదరాబాద్ శివార్లలోని కొల్లూరులో ఉన్న ఐనా ఈవెంట్ స్పేస్‌లో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా హాజరయ్యారు.

## ప్లాస్టిక్ వాడక నీషేదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి

**బనగానపల్లె పట్టణంలో**

**పంచాయతీ అధికారుల ఇంటింటికి అవగాహన**



**బనగానపల్లె మార్చి 7నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని పంచాయతీ కార్యనిర్వహ్నాధికారి అన్నారు. శనివారం పంచాయితీ ఈవో మండల పరిషద్ అభివృద్ధి అధికారులు పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్లాస్టిక్ వాడకం నిషేధం పై అవగాహన కల్పించారు. అదే సమయం లో దుకాణాలు తనిఖీ చేసి ప్లాస్టిక్ వాడకం నీషేదాన్ని తప్పక పాటించాలని అంగళ్ళ యజమానులకు సూచించారు.

# కేజీబివి లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు....

**స్త్రీ శిశు సంక్షేమాన్ని కోరేవారంతా సమాజ ఉద్ధారకులే.....**

**కేజీబివి ప్రిన్సిపాల్ సిహెచ్. లక్ష్మీదేవి :**



**మర్రిపాడు మార్చి 07నంది పత్రిక :** మండల కేంద్రం మర్రిపాడు కేజీబివి పాఠశాలలో శనివారం కేజీబివి ప్రిన్సిపాల్ సిహెచ్. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పాఠశాల టీచర్లు, విద్యార్థినిలు, సిబ్బంది తో కలిసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన పాఠశాల మహిళ సిబ్బందిని సన్మానించారు.ప్రిన్సిపాల్ సిహెచ్. లక్ష్మీదేవి మాట్లాడుతూ సమానత్వం అనేది అది నుండి ఇప్పటి వరకూ విజయవంతంగా కొనసాగుతూనే ఉందని అసాధారణ ఆధ్యాత్మిక భావజాలం అలవరచుకుంటే అన్నీఅనుకూలమేనని దేవుని పట్ల భయంతో ఉన్న వారే స్త్రీనిగౌరవిస్తారని తెలియజేసారు.మహిళలను గౌరవించుకోవ డం పురుషుల ప్రధాన బాధ్యత అన్నారు. మహిళ సృష్ఠికి మూలం జీవనాధారం అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఇంకా ముందు వరుసలో ని లువాలని పురుషులతో సమానంగా ఉంటేనే గౌరవప్రదం అన్నారు.మహిళలని పూజించకున్నా దయచేసి గుర్తించి గౌరవించండి మహిళకు అదే చాలు అన్న వేడుకోలు యవ్వన స్త్రీలదని రోజు రోజుకు ఇలాంటి విషమ పరిస్థితులు నేటి సమాజంలో నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి పురుష జన్మ వైవిధ్యం ఏమంటే, తల్లిగా దయతలచి ఒక స్త్రీ పెట్టిన భిక్షే పురుషునికి ఈజన్మ అన్న సత్యం ఎరిగిన పురుషోత్తములే దేవునికి ఎప్పుడూ భయపడుతూమెరుగైన సమాజం కోసం కృషి చేస్తారని స్త్రీ శిశు సంక్షేమాన్ని కోరేవారంతా సమాజ ఉద్ధారకులేని ఈ సందర్బంగా కేజీబివి ప్రిన్సిపాల్ సిహెచ్. లక్ష్మీదేవి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి,మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమాజ సేవ లో రాణిస్తున్న మహిళలను సన్మానించిన జడ్జి శోభారాణి.




**నందికొట్కూరు మార్చి 7(నందిపత్రిక )** మహిళల హక్కుల కోసం, సమాజంలో సమానత్వము మరియు విముక్తి కోసం పోరాటం చేసిన ఎంతో మంది ఉద్యమ వీర మహిళలు ఎందరో ఉన్నారని, వారిని స్మరించుకుంటూ , వారి తెగ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోనీ అని రంగాలలో మహిళలు ఉన్నతంగా రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి మహిళలకు సూచించారు. శనివారం పట్టణంలోని స్థానిక కోర్ట్ ఆవరణలో మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవ సంఘం చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి దివ్య హాజరై పాల్గొన్నారు. ఈ సమావేశంలో జడ్జి శోభారాణి మాట్లాడుతూ మహిళల సంక్షేమము కొరకు ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిపై మహిళలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్త్రీ శక్తిని వారి త్యాగాలను సాధించిన విజయాలను స్మరించుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారని పేర్కొన్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సమాజ సేవకై పని చేస్తున్న మహిళలను శాలువలతో సన్మానించి జడ్జి లు శోభ రాణి, దివ్య లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదలత్ నామినేటెడ్ మెంబెర్ డి శోభారాణి, ఐసిడిఎస్ సిబ్బంది, సన్మార్గ సేవ సంస్థ సంఘ ప్రతినిధులు, మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థి మిస్సింగ్ ఘటనపై విచారణకు డిమాండ్.

హుజురాబాద్ మున్సిపాలిటీ బోర్నపల్లి లో గల మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇటీవల చోటుచేసుకున్న విద్యార్థి మిస్సింగ్, ఘటనపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు విద్యా సంస్థలని అన్నారు. అలాంటి విద్యా సంస్థల్లో ఇలాంటి దాడి ఘటనలు జరగడం విద్యార్థి మిస్సింగ్ అవ్వడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఘటనకు కారణమైన ఉపాధ్యాయులపై చట్టరీత్య తక్షణమే చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళలకు వందనాలు !

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు.

ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# ఓ మగువ నీకు వందనం

**నంది పత్రిక:**

మహిళా అంటే ఒక శక్తి
సృష్టికి మూలం మహిళ
మహిళతోనే మనుగడ
మరువలేము నీ త్యాగం!!
ఆమె సహనానికి మారుపేరు
అక్క చెల్లి అమ్మగా తనదైన పాత్ర
మహిళా నీకు శతకోటి వందనాలు
ఆత్మగాళ్ళు మనసుకలిగిన మహిళ!!
ఆమె ఒక అమ్మ ఒక నాన్న
ఆమె పొద్దుతో పోటీ పడుతుంది
కాలంతో పోటీ పడుతుంది ఆమె
ఈ జగతిన సరిలేరు నీకెవ్వరు!!
ప్రేమ త్యాగం సహనం ఆమె
మగువ మనుగడకే ప్రాణం పోసేది
అవసరానికి ఆసరాగా నిలిచే ధీరత్వం
భూమాతకు ఉండే సహనం ఆమెది!!
అలుపెరుగని ఓర్పు ఆమెది
నిరంతర శ్రమజీవి ఆమె
ఓ మగువా నీకు వందనం
ఆమెతోనే మన జీవన ప్రయాణం!!

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
రచన:
దేవులపల్లి రమేశ్
కలం: వామిక శ్రీ వర్ష
సిద్దిపేట, నంగునూర్



# మృతురాలి కుటుంబానికి మానవీయ సహాయం

## అడ్వకేట్ కలకోటి మహేంద్ర



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక)** గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తిప్పారపు దుర్గమ్మ (75) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబానికి సాయం అందజేయడానికి స్థానిక నాయకులు, న్యాయవాది మరియు సామాజిక కార్యకర్తలు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో అడ్వకేట్ కలకోటి మహేంద్ర వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం కుటుంబానికి అందజేశారు. జేఏసీ నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, మానవతా హృదయంతో సహాయం అందించడం సమాజానికి ఒక స్ఫూర్తి అని, పేదవారిని ఆదుకునే ప్రయత్నాలు నిరంతరం ఉండాలని అభిప్రాయపడ్డారు.అడ్వకేట్ కలకోటి మహేంద్ర ఈ సందర్భంలో మాట్లాడుతూ, రాకెట్ యుగంలో కూడా కనీసం నిలువ నీడలు లేకుండా బాధపడే పేదవారిపై ప్రభుత్వం మద్దతు అందించాల్సిన అవసరం ఉందని, సమాజంలో మానవీయతను ముందుకు తెచ్చే బాధ్యత యువతలో ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, మృతురాలి కుటుంబ సభ్యులు తిప్పారపు నరసయ్య, శంకర్, సునీత, నావిక, నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ మానవీయ సహాయం నిరుపేద కుటుంబానికి ఉపశమనం కలిగించడం మాత్రమే కాకుండా, సమాజంలో మానవతా విలువలను ప్రతిబింబించే ఒక సందర్భంగా నిలిచింది.

# డిసిసి అధ్యక్షుడి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వంగ రవి యాదవ్



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 7 ( నంది పత్రిక )** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి వివాహ మహోత్సవ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ శనివారంహన్మకొండ పట్టణ కేంద్రంలోని వారి నివాసం వద్ద ఈ రోజు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వారి వివాహ మహోత్సవ సందర్భంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అభ్యర్థులు రియాజ్ మీర్జా, కౌన్సిలర్ పొడాల ఓం ప్రకాష్, గుండెబోయిన రమేష్ యాదవ్, బొంతల వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.



# భారత్ నైతిక ఔన్నత్యం ఏమైనట్టు?





మరో యుద్ధం ప్రారంభమయింది. ప్రచండంగా ఉధృతమవుతోంది. ఈ సమర సంక్షోభ సూత్రకర్త ఇజ్రాయెల్ కాగా యుద్ధ ప్రణాళికను అమలుపరుస్తోన్న దేశం అమెరికా. ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను అభివృద్ధిపరచుకున్నదని, అమెరికాపై దాడులకు సైతం సంసిద్ధమవుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ నూరిపోసింది. తక్షణమే యుద్ధ చర్య చేపట్టకపోతే ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడికి గురికావలసి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. నిజమేమిటి? వర్గీకృత సమాచారం (జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత రహస్య విషయాలు) అందుబాటులో ఉన్న ఉన్నతస్థాయి అధికారులు అమెరికాకు ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడుల సంభావ్యతను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారని 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ తోడ్పాటుతో ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించారు. ఇరాన్ నుంచి అమెరికాకు అణ్వాయుధ దాడి ముప్పు అనేది ఒక పచ్చి అబద్ధం. గతంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా ఇటువంటి నిరాధార వదంతుల ప్రచారం జరిగింది. నాటి ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ సామూహిక జనహనన మారణాయుధాలను సమకూర్చుకున్నాడన్న ఆరోపణతో 2003లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఆ దేశాన్ని ఆక్రమించుకున్నాడు. లిబియా నియంత గడాఫీ పెద్ద ఎత్తున పౌరులను హతమార్చేందుకు పథకాలు సిద్ధం చేసుకున్నాడనే ప్రచారం అమెరికన్ మీడియాలో జరిగింది. లిబియాలో సంక్షోభాన్ని నివారించేందుకు ఆ దేశంలో సైనిక జోక్యానికి 2011లో అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆదేశించారు. వెనెజువెలాలో 'పాలన మార్పు'కై మన్రో సిద్ధాంతాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ తలకెత్తుకున్నాడు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించేందుకు ఆ సిద్ధాంతాన్ని పశ్చిమాసియాకు కూడా వర్తింపజేశాడు. గతంలో ఇరాక్, లిబియాలో, ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా సైనిక జోక్యాలు ఎంతమాత్రం చట్టబద్ధమైనవి కావు. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా మరో దేశంపై యుద్ధాన్ని ప్రకటించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లేదు. ఈ నిబంధన ప్రకారం ఇరాక్, లిబియా, ఇరాన్‌లో సైనిక జోక్యాలు పూర్తిగా అక్రమమైనవి. ఇటువంటి సైనిక జోక్యాలు ఐక్యరాజ్యసమితి అధికార పత్రం (చార్టర్)కు కూడా వ్యతిరేకమైనవి. ఈ సైనిక జోక్యాలు పూర్తిగా న్యాయవిరుద్ధమైనవి. ఒక సార్వభౌమిక దేశంలో పాలన మార్పునకు పూనుకునేందుకు మరే దేశానికీ అధికారం లేదు. మరో దేశంలో పాలన మార్పునకు పూనుకోవడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనది. ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యా చేస్తున్న యుద్ధం ఎంతగా న్యాయవిరుద్ధమైనదో, వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా కిడ్నాప్ చేయడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనది. ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీని, ఆయన సహచర నాయకులను ఇజ్రాయెల్ హతమార్చడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనదని మరి చెప్పనవసరం లేదు. ఖమేనీ మరణం పట్ల భారత్ ఆరు రోజుల తరువాత మాత్రమే సంతాపం వ్యక్తం చేసింది! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ 'హమాస్ అనాగరిక దాడిలో ఆప్తులను కోల్పోయిన' ఇజ్రాయెలీ కుటుంబాలకు భారతదేశం తరఫున సానుభూతి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలోను, ఆ తరువాత కూడా ఇజ్రాయెల్‌కు భారత్ బాసటగా ఉంటుందని' ఆయన ప్రకటించారు. అయితే గాజాలోని పాలస్తీనియన్ల ఆవాసాలను ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా మట్టుబెట్టి వేలాది కుటుంబాలను పూర్తిగా నిరాశ్రయులను చేసిన ఘోర చర్యలను ఆయన మాటమాత్రంగానైనా ఖండించలేదు. ఎటువంటి కవ్వింపు లేకుండానే హమాస్ పాల్పడిన దాడిలో 1219 మంది ఇజ్రాయెలీలు చనిపోయిన మాట వాస్తవమే. అయితే గాజాలో ఇజ్రాయెల్ సైనిక దాడుల్లో 70 వేల మంది పాలస్తీనియన్లు హతమారిపోయిన విషయాన్ని మోదీ ఎలా విస్మరించారు? ప్రధాని మోదీ ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28న ప్రారంభమయింది. పలు అరబ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేసింది. ఇరాన్‌పై తమ సైనిక దాడులు మూడు లేదా నాలుగు వారాలు, ఇంకా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ట్రంప్ ప్రకటించాడు. ఇజ్రాయెల్‌కు ఆయన పూర్తి మద్దతు నిస్తున్నారు. దీంతో ఆ యుద్ధం అరబ్ దేశాలకు వ్యాపించకుండా నిరోధించేందుకు పూనుకునే అవకాశం భారత్‌కు లేకుండా పోయింది. శాంతిసాధనకు అవసరమైన నైతిక అధికారాన్ని భారత్ కోల్పోయింది. ఇరాన్‌లో పాలన మార్పును సాధించడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంతోనే ఆ ఉభయ దేశాలు ఇరాన్‌పై యుద్ధానికి ఉపక్రమించాయి. అయితే ఒక దేశంలో పాలన ఎంత ఘోరంగా ఉన్నప్పటికీ బల ప్రయోగంతో ఆ పాలనను మార్పు చేసేందుకు మరో దేశానికి ఎటువంటి హక్కూ ఉండదు. ఒక దేశంలో పాలన మార్పునకు మరో దేశం పూనుకోవడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాఇజ్రాయెల్‌లు చేస్తున్న వాదనల ప్రకారం చూస్తే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 50కు పైగా దేశాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను మార్చవలసి ఉంది. ఇదెలా సాధ్యం? అసలు ఆ దేశాలలో అధికారంలో ఉన్న నియంతలు అమెరికాకు విశ్వసనీయ స్నేహితులే. వారిలో ఒక్కరూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించేవారు కానేకాదు. జూన్ 2025లో ఇజ్రాయెల్ ప్రోద్బలంతో అమెరికా ఇరాన్‌కు వ్యతిరేకంగా 'మిడ్ నైట్ హ్యామర్' పేరిట సైనిక దాడులకు పూనుకున్నది. పన్నెండు రోజుల పాటు ఆ దాడులను కొనసాగించి, విరమించిన అనంతరం 'ఇరాన్‌లో అణ్వాయుధాల అభివృద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. అది నిజమైతే ఇరాన్ అణ్వాయుధాలను ఎలా సమకూర్చుకున్నది? శుద్ధి చేసిన యురేనియం నిల్వలను ఎలా పెంపొందించుకున్నది? అమెరికాకు ముప్పుగా ఎలా పరిణమించింది? అంతేకాదు, శుద్ధి చేసిన యురేనియం నిల్వ చేసుకోబోమని, ఎట్టి పరిస్థితులలోను అణ్వాయుధాల అభివృద్ధికి పూనుకోబోమని ఇరాన్ విస్పష్టంగా చెప్పిందని ఇరాన్‌అమెరికాల మధ్య మధ్యవర్తిత్వం నెరపుతున్న ఒమన్ ప్రకటించింది. రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లవ్రోవ్ ఒక ముఖ్యమైన ప్రశ్న అడిగారు: 'ఇరాన్‌లో అణ్వాయుధాలు ఉన్నాయనేందుకు రుజువులు ఏవి, ఎక్కడ ఉన్నాయి?' అమెరికా గతంలో ప్రారంభించిన కొన్ని యుద్ధాల వలే ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధం కూడా అబద్ధాల ఆధారంగానే ప్రారంభమయింది, సందేహం లేదు. ఇరాన్, ఇజ్రాయెల్‌లు పరస్పరం బద్ధ శత్రువులు. ఇజ్రాయెల్‌కు ఇరాక్, లిబియాల నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లని భద్రమైన పరిస్థితులను అమెరికా కల్పించింది. సౌదీ అరేబియాతో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందం కుదుర్చుకున్నది. కనీసం కొంత కాలమైనా సౌదీతో శాంతి సుస్థిరంగా ఉండవచ్చు. ఇప్పుడు ఇరాన్ నుంచి మాత్రమే ఇజ్రాయెల్‌కు ప్రమాదం ఎదురయ్యే అవకాశమున్నది. ఈ కారణంగానే ఇరాన్‌లో పాలన మార్పునకు పూనుకునేలా అమెరికాను ఇజ్రాయెల్ ప్రోత్సహించింది. అయతొల్లా ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కూల్చివేసి కొత్త పాలకులను తీసుకురావడం ద్వారా ఇరాన్‌ను పూర్తిగా దాసోహం చేసుకోవాలని అమెరికాను ఇజ్రాయెల్ ఒత్తిడి చేసింది. ఇదొక అసంగత సిద్ధాంతం, ఒక ప్రభుత్వ పాలన ఎంత నరకప్రాయంగా ఉన్నప్పటికీ, ఆ పాలనను మార్చివేసే హక్కు పూర్తిగా ఆ దేశ ప్రజలదేగానీ మరో దేశానికి ఎంత మాత్రం ఉండదు. ఇరాన్‌పై తమ దాడులు అసాధారణంగా విజయవంతమవుతున్నాయని అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రకటిస్తున్నాయి. ప్రముఖ ఇజ్రాయెలీ పాత్రికేయుడు అలొన్ మిజ్రాహి ఆ ప్రకటనలతో విభేదించారు. 'ఇది నిస్సైనిక యుద్ధం. యంత్రాలు యంత్రాలతో పోరాడుతున్నాయి. ఈ అత్యంత భయంకరమైన మారణాయుధాలు ఎవరికైతే విడుపులేకుండా అందుబాటులో ఉంటాయో వారికే విజయం సమకూరుతుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. పశ్చిమాసియా అంతటా యుద్ధాగ్నులు తీవ్రమవుతున్నాయి, విధ్వంసం ఉధృతమవుతోంది. ఆ ప్రాంతంలో భారత్‌కు విశేషంగా ఆర్థిక, రాజకీయ, మానవ వనరుల ప్రయోజనాలు ఉన్న ప్రాంతమది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాక్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఆ దేశాలన్నిటా కోటి మంది భారతీయులు ఉన్నారు.

మన చమురు దిగుమతులకు ప్రధాన ఆలంబనగా ఉన్న దేశాలవి. ఆ దేశాలకు మన ఎగుమతులూ తక్కువేమీ కాదు. ఇంకా ఇతరత్రా కీలక ఆర్థిక ప్రయోజనాలూ ఉన్నాయి. ఇరాన్‌లోని సిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో ఒమన్ గల్ఫ్ తీరంలో చాబహార్ నౌకాశ్రయ నిర్మాణానికి మన దేశం ఇప్పటికే 370 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం సమకూర్చింది. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్ఘానిస్థాన్, మధ్య ఆసియా దేశాలకు సరకుల రవాణాకు వెసులుబాటు కల్పిస్తోన్న నౌకాశ్రయమది. ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నందునే పశ్చిమాసియా దేశాలకు న్యూఢిల్లీ ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. అయినా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ లక్ష్యాలను భారత్ అవకాశవాదంతో ఆమోదించిన దృష్ట్యా ఆ కీలక ప్రాంత వ్యవహారాలను శాంతి స్థాపన దిశగా ప్రభావితం చేయగల నైతిక పలుకుబడిని భారత్ కోల్పోయింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com